

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే

వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 గురువారం 05 నవంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి

- కేంద్ర బృందానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కరవు పరిస్థితులపై కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం
- రాష్ట్రానికి ప్రత్యేక సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- వీబీ జీ రామ్ జీ పథకం పనిదినాలు 200కి పెంచాలని కోరిన సీఎం
- కరవు బాధితులకు డ్రాట్ కార్డులు, జేజేఎం విస్తరణకు సహకరించాలని వినతి
- పంటల బీమా పరిహారం త్వరగా చెల్లించేలా చూడాలని సూచన



ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ రంగం కుదేలైన నేపథ్యంలో, రైతులను, ప్రజలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో కరవు తీవ్రతను అంచనా వేసేందుకు పర్యటించిన కేంద్ర అంతర మంత్రిత్వ శాఖల బృందం (ఐఎంసీటీ) బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలను సీఎం వారికి సమగ్రంగా వివరించారు.రాష్ట్రంలోని వాస్తవ పరిస్థితులను కేంద్ర బృందానికి వివరిస్తూ, "ఒకవైపు తీరప్రాంతం తుఫాన్లతో నష్టపోతుంటే,

- మిగతా2లో...

పురపోరులో జనసేన ప్రభంజనం

మరోసారి 100% స్ట్రైక్‌రేట్!

- పురపాలక ఎన్నికల్లో జనసేన పార్టీకి 100 శాతం స్ట్రైక్ రేట్
- విజయవాడ, ఏలూరు మేయర్ పీఠాలు కైవసం
- పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలోనూ జనసేన జయకేతనం
- పోటీ చేసిన 20కి 20 స్థానాల్లోనూ జనసేన అభ్యర్థుల గెలుపు
- విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ ఘన విజయం

2





వంగవీటి రాధా గెలుపు చరిత్రాత్మకం:

- విజయవాడ మేయర్‌గా కూటమి అభ్యర్థి వంగవీటి రాధా ఘన విజయం
- రాధాకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని
- ఓటింగ్ శాతం తగ్గినా అపూర్వ విజయం దక్కిందన్న చిన్ని

2

ఒంగోలు మేయర్ పీఠం టీడీపీ కైవసం..

- 37 వేల ఓట్ల భారీ మెజారిటీతో ని శ్రీశిల్ప ఘన విజయం
- ఒంగోలు నగర మేయర్‌గా టీడీపీ అభ్యర్థి శ్రీశిల్ప ఎన్నిక
- వైసీపీ అభ్యర్థి కుప్పం ప్రసాద్‌పై 37,172 ఓట్ల భారీ ఆధిక్యం
- కార్పొరేషన్‌లో టీడీపీ 39, జనసేన 8 డివిజన్లలో విజయం
- మురసు తుపాను కారణంగా ఆలస్యమైన ఓట్ల లెక్కింపు
- కేవలం 11 డివిజన్లకే పరిమి తమైన వైసీపీ

2





శ్రీవారి సర్వదర్శనం జెట్ స్పీడ్.. క్యూలైన్లలోకి నేరుగా ప్రవేశం

2

- తిరుమలలో గణనీయంగా తగ్గిన భక్తుల సందడి
- కేవలం 4 కంపార్ట్‌మెంట్లలోనే సర్వదర్శనం భక్తులు
- శ్రీవారి సర్వదర్శనానికి పడుతున్న సమయం 6 గంటలు
- రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటలు
- మంగళవారం హుండీ ఆదాయం రూ.3.89 కోట్లు

ఎన్నికల అక్రమాలకు సూత్రధారి నారా లోకేశ్

- స్థానిక ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగలేదన్న రవీంద్రనాథ్ రెడ్డి
- కరకట్ట నుంచి అక్రమాలకు లోకేశ్ ప్లాన్ చేశారని ఆరోపణ
- కడప ఎప్పటికీ వైసీపీ కంచు కోటేనని వ్యాఖ్య

2



ఏపీలో మేయర్, ఛైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే..!

- ఈ నెల 23న ఏపీలోని మేయర్లు, ఛైర్‌పర్సన్ల ప్రమాణ స్వీకారం
- ధికారికంగా తేదీని ఖరారు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం అ
- 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలకు కొత్త పాలకవర్గాలు
- డిప్యూటీ మేయర్లు, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికపై ఇంకా స్పష్టత రాని వైనం
- ప్రత్యక్ష ఎన్నికల నేపథ్యంలో కొత్త నిబంధనలు ని జారీ చేయనున్న ఎస్ఈసీ

2



కరవు కష్టాల నుంచి రైతన్నను గట్టెక్కించండి

-మొదటిపేజీ తరువాయి

మరోవైపు రాయలసీమ, ఇతర ప్రాంతాలు ఎల్ నినో ప్రభావంతో తీవ్ర కరవు కోరల్లో చిక్కుకున్నాయి" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది సాధారణం కంటే అత్యంత తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల ఖరీఫ్ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసానికి కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన ప్రాంతంగా అనంతపురం జిల్లా నిలిచిన విషయాన్ని ఆయన బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 412 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, పంట నష్టాలపై పూర్తిస్థాయి అంచనాలతో వారం రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

-వ్యవసాయానికి అండగా కీలక పథకాల విస్తరణ

కరవు పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ఉపాధిని, వ్యవసాయాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని, ఈ నేపథ్యంలో 'వీబీ జీ రామ్ జీ' పథకం కింద పనిదినాలను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానించడం ద్వారా రైతులకు కూలీల కొరత తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని సూచించారు. కరవు కారణంగా రైతుల ఆదాయం పూర్తిగా పడిపోయిందని, గతంలో తీవ్ర కరవు వచ్చినప్పుడు రాయలసీమలో వది ఎకరాల రైతులకు కూడా రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకున్నామని గుర్తుచేశారు. అదే తరహాలో ప్రస్తుతం అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు 'డ్రాట్ కార్డులు' జారీ చేసే అంశాన్ని పరిశీలించి, కేంద్ర సహకారంతో నిత్యావసరాలను సబ్సిడీపై అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు, రైతుల వ్యవసాయ రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు కేంద్రం తోడ్పాటునందించాలని కోరారు.

-జల్ జీవన్ మిషన్‌తో శాశ్వత పరిష్కారం

వర్షాభావంతో భూగర్భ జలమట్టాలు ప్రమాదకరంగా పడిపోయాయని, కొత్తగా ఎన్ని బోర్లు వేసినా నీళ్లు పడటం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం తాత్కాలిక నీటి సరఫరా చర్యలతో సరిపెట్టకుండా, శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇందుకోసం 'జల్ జీవన్ మిషన్' (జేజేఎం) పథకాన్ని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానం వంటి పనులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమా పరిహారాన్ని త్వరగా అందించడం అత్యవసరమని అన్నారు. బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా, వీలైనంత త్వరగా పరిహారం రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా కేంద్రం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది రైతులకు తదుపరి పంటకు పెట్టుబడిగా ఉపయోగపడుతుందని వివరించారు. ఈనెల 2, 3 తేదీల్లో కేంద్ర బృందం రెండు టీమ్‌లుగా విడిపోయి కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో వర్యటించింది. క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక, తమ క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా 15 రోజుల్లో కేంద్రానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామని ఐఎంసీటీ సభ్యులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించే సహాయంపై నిర్ణయం తీసుకోనుంది.

ఏపీలో మేయర్, చైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారం ఎప్పుడంటే..!

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ముగిసిన పురపాలక ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని నూతనంగా ఎన్నికైన మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ముహూర్తం ఖరారు చేసింది. ఈ నెల 23న వారు తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించనున్నారని ఎస్ఈసీ స్పష్టం చేసింది.(రాష్ట్రవ్యాప్తంగా 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ప్రజలు నేరుగా తమ నగర సారథులను ఎన్నుకోవడంతో, గెలుపొందిన అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసేందుకు ఎస్ఈసీ తేదీని ఖరారు చేస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో కొత్త పాలకవర్గాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కానుంది. అయితే, డివ్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నికపై ఇంకా స్పష్టత రాలేదు. ఈ పదవుల ఎన్నికకు సంబంధించిన తేదీలు, విధివిధానాలపై ఎస్ఈసీ నుంచి ప్రత్యేకంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. గతంలో ఈ పదవులను పరోక్ష పద్ధతిలో కౌన్సిలర్లు ఎన్నుకునేవారు. అయితే, ఇప్పుడు మేయర్లు, చైర్‌పర్సన్ల ఎన్నిక ప్రత్యక్ష పద్ధతిలో జరిగినందున, డివ్యూటీ పదవుల ఎన్నిక ప్రక్రియకు సంబంధించి ఎస్ఈసీ కొత్త మార్గదర్శకాలను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. నవంబరు 23న మేయర్లు, చైర్‌పర్సన్‌లు బాధ్యతలు చేపట్టినప్పటికీ, పూర్తిస్థాయి పాలకవర్గాల ఏర్పాటుకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. ఎస్ఈసీ నుంచి తదుపరి ఆదేశాలు వెలువడిన తర్వాతే డివ్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అప్పటివరకు ఈ అంశంపై ఉత్కంఠ కొనసాగనుంది.

వంగవీటి రాధా గెలుపు చరిత్రాత్మకం

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ నూతన మేయర్‌గా కూటమి అభ్యర్థి వంగవీటి రాధా ఘన విజయం సాధించారు. జనసేన తరపున పోటీ చేసిన ఆయన భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని స్పందిస్తూ... రాధాకు శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ ప్రజలు వంగవీటి రాధాకు పట్టం కట్టారని, ఈ గెలుపు చరిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైనప్పటికీ, ప్రజలు కూటమికి అపూర్వమైన విజయాన్ని అందించారని చిన్ని కొనియాడారు. "ఓటింగ్ శాతం కాస్త పెరిగి ఉంటే మెజార్టీ రెండు లక్షలు దాటి ఉండేది. ఈ విజయం మాపై మరింత బాధ్యతను పెంచింది" అని ఆయన వ్యాఖ్యానించారు. విజయవాడ అభివృద్ధి కోసం, మేయర్‌గా ఎన్నికైన రాధాతో కలిసి అందరూ సమష్టిగా కృషి చేస్తామని కేశినేని చిన్ని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలన వట్ల ప్రజలు ఎంతో విశ్వాసాన్ని ప్రదర్శించారని, ఈ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

పురపోరులో జనసేన ప్రభంజనం.. మరోసారి 100% స్ట్రైక్‌రేట్!

-మొదటిపేజీ తరువాయి

ఏపీ రాజకీయాల్లో జనసేన పార్టీ తన విజయ వరంపరను కొనసాగిస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన జనసేన, తాజాగా జరిగిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర వంచాయతీ ఎన్నికల్లోనూ అదే జోరును ప్రదర్శించింది. ఏకంగా 100 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించిన అన్ని స్థానాల్లోనూ జయకేతనం ఎగురవేసింది.ఎకూటమి ఒప్పందం ప్రకారం.. జనసేన పార్టీకి మొత్తం 4 మున్సిపల్ కార్పొరేషన్లు (మేయర్ స్థానాలు), 21 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలు (చైర్‌పర్సన్ స్థానాలు) దక్కాయి. వీటిలో తాజాగా 2 కార్పొరేషన్లు (విజయవాడ, ఏలూరు), 15 మున్సిపాలిటీలు, 3 నగర వంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ 20 స్థానాల్లోనూ జనసేన అభ్యర్థులే గెలుపొందడం విశేషం. ప్రతిష్ఠాత్మకమైన విజయవాడ మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వంగవీటి రాధాకృష్ణ, ఏలూరు మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన రెడ్డి అప్పలనాయుడు ఘన విజయం సాధించి పార్టీకి కీలక విజయాలను అందించారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలను జనసేన కైవసం చేసుకుంది. పిఠాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా జనసేన అభ్యర్థి దానం లాజర్‌బాబు వైసీపీ అభ్యర్థిపై 9,235 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడి 36 వార్డుల్లో 3 జనసేనకు ఏకగ్రీవం కాగా, మిగిలిన వాటిలో జనసేన 16, టీడీపీ 5, బీజేపీ 1, వైసీపీ 1 గెలుచుకున్నాయి. 10 మంది స్వతంత్రులు గెలవగా, వారిలో 8 మంది కూటమి రెబల్స్ కావడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన చైర్‌పర్సన్‌లు వీరే: రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్‌లుగా గెలుపొందిన జనసేన అభ్యర్థుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమలాపురం: నల్లా శ్రీధర్ ° ఠాపురం: దానం లాజర్ బాబూని: శరగణం శ్రీలత ముమ్మిడివరం: గుబ్బల గంగా రత్నభవాని గొల్లప్రోలు: కడారి తమ్మయ్య నాయుడు సామర్లకోట: పిట్టా జానకి రామారావునరసాపురం: కొత్తవల్లి శైలజ నిడదవోలు: మురాల జ్యోతి పెడన: నాగలింగ జ్యోత్స్న రాణి తెనాలి: తోటకూర వెంకట రమణారావు చిలకలూరిపేట: తోట రాజరాజేశ్వరి తిరువూరు: పి. మాధవిపుట్టపర్తి: ఎం. ఈశ్వర్ మడకశిర: గుండుమల శారద దర్శి: దారం సుబ్బారావు పుత్తూరు: డి. ఏలుమలై సాలూరు: గొర్లె విజయకుమారి పొలకొండ: చల్లా విజయ నిర్మల మొత్తం మీద సార్వత్రిక ఎన్నికల ఫలితాలను పునరావృతం చేస్తూ స్థానిక సమరంలోనూ జనసేన తన సత్తా చాటింది. ఈ విజయం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జనసేనకు కేటాయించిన మిగిలిన 2 కార్పొరేషన్లు, 3 మున్సిపాలిటీలకు కూడా త్వరలో ఎన్నికలు జరగనున్నాయి.

ఒంగోలు మేయర్ పీఠం టీడీపీ కైవసం..

-మొదటిపేజీ తరువాయి

ఒంగోలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. మేయర్ పీఠాన్ని టీడీపీ అభ్యర్థి నల్లమల్లి శ్రీశిల్ప కైవసం చేసుకున్నారు. తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి కుప్పం ప్రసాద్‌పై ఆమె 37,172 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. బుధవారం మధ్యాహ్నం వెలువడిన ఫలితాలతో ఒంగోలు కార్పొరేషన్‌పై టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి జెండా ఎగిరింది. ఈ ఎన్నికల్లో కూటమి పూర్తి ఆధిపత్యం కనబరిచింది. మొత్తం డివిజన్లలో తెలుగుదేశం పార్టీ 39 స్థానాల్లో గెలుపొందగా, మిత్రపక్షమైన జనసేన పార్టీ 8 డివిజన్లలో, బీజేపీ ఒక డివిజన్‌లో విజయం సాధించాయి. మరోవైపు, అధికార వైసీపీ కేవలం 11 డివిజన్లకే పరిమితమైంది. మరో మూడు డివిజన్లలో ఇతరులు గెలుపొందారు. దీంతో కార్పొరేషన్ కౌన్సిల్‌లో టీడీపీ కూటమికి స్పష్టమైన మెజారిటీ లభించింది. 'మురసు' తుపాను కారణంగా ఒంగోలు నగరపాలక సంస్థ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆలస్యమైంది. తుపాను ప్రభావంతో వాయిదా పడిన కౌంటింగ్‌ను ఇవాళ పూర్తి చేసి, మధ్యాహ్నం తర్వాత అధికారులు తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ విజయంతో ఒంగోలు నగరంలో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి.

ఎన్నికల అక్రమాలకు సూత్రధారి నారా లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో జరిగిన మున్సివల్ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని, అవి నకిలీ ఎన్నికలను తలపించాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. అధికార బలాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని టీడీపీ ఎన్నికల ఫలితాలను తారుమారు చేసిందని ఆయన ఆరోపించారు. కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.స్తు ప్రణాళిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల అక్రమాలకు తెరలేపారు. ఈ అక్రమాలన్నింటికీ నారా లోకేశ్ కారణం. కరకట్ట నుంచి ఆయన ప్లాన్ చేశారు" అని రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు కాదని, కేవలం అధికార బలం, పోలీసుల సహకారంతో సాధించిన ఫలితమని ఆయన స్పష్టం చేశారు. "పోలీసు, అధికార యంత్రాంగంతో పాటు ఎన్నికల కమిషన్ కూడా అధికార పార్టీకి సహకరించింది. పోలీసులు, రౌడీలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా ఓటర్లు స్వచ్ఛందంగా వైసీపీకి ఓట్లు వేశారు. కౌంటింగ్ కేంద్రంలోనూ మా అభ్యర్థులపై దాడులు జరిగాయి" అని తెలిపారు. ఎన్ని బెదిరింపులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా నిలిచిన ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కడప ఎప్పటికీ వైసీపీకి కంచుకోటేనని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ప్రజల మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కూడా పాల్గొన్నారు.

శ్రీవారి సర్వదర్శనం జెట్ స్పీడ్.. క్యూలైన్లలోకి నేరుగా ప్రవేశం

-మొదటిపేజీ తరువాయి

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ గణనీయంగా తగ్గింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని మెజారిటీ కంపార్ట్‌మెంట్లు ప్రస్తుతం ఖాళీగా కనిపిస్తున్నాయి. బుధవారం ఉదయం సమయానికి సర్వదర్శనం కోసం భక్తులు కేవలం 4 కంపార్ట్‌మెంట్లలో మాత్రమే వేచి ఉన్నారు. ఉదయం 9:35 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్న భక్తులు క్యూ కాంప్లెక్స్‌లో నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే నేరుగా దర్శనానికి వెళ్తున్నారు. ప్రస్తుతం సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతోంది. అలాగే, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 1 నుంచి 3 గంటల వ్యవధిలోనే దర్శనం పూర్తవుతోంది. నిన్న స్వామివారిని మొత్తం 72,806 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 18,564 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.89 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా, టీటీడీ నిన్న ఒక్కరోజే 3.63 లక్షల లడ్డూలను విక్రయించగా, సుమారు 1.55 లక్షల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

ఈడీ విచారణకు హాజరైన అంబటి రాంబాబు

-మద్యం రవాణా కుంభకోణం కేసులో ఈడీ విచారణకు హాజరైన అంబటి
-గతంలో అనారోగ్య కారణాలతో విచారణకు హాజరుకాని అంబటి
-మద్యం రవాణా టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. మద్యం రవాణా కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయన వాంగ్మూలాన్ని అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ కేసులో విచారణకు రావాలని గతంలోనే ఈడీ అంబటికి నోటీసులు ఇచ్చింది. అయితే, తనకు ఇటీవల గుండెకు స్టెంట్లు వేశారని, అనారోగ్య కారణాలతో హాజరుకాలేనని ఆయన వైద్య నివేదికలతో పాటు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో, నవంబర్ 4న తప్పనిసరిగా విచారణకు రావాలని ఈడీ మరోసారి నోటీసులు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌లోని కార్యాలయానికి వచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా టెండర్లలో భారీగా అవకతవకలు జరిగాయని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. కొందరికి అనుకూలంగా టెండర్ నిబంధనలు మార్చారని ప్రధాన ఆరోపణగా ఉంది. ఈ కేసులో ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు కెసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,



ఏపీఎన్‌బీసీఎల్ మాజీ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌లను ఈడీ అరెస్ట్ చేసింది. గతంలో నోటీసులు అందుకున్నప్పుడు "తాను ఏ తప్పూ చేయలేదని, విచారణకు పూర్తిగా సహకరిస్తానని" అంబటి రాంబాబు పేర్కొన్న విషయం తెలిసిందే.

రేపే ఏపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్

-షెడ్యూల్ ప్రకారమే పరిషత్ ఎన్నికల పోలింగ్
-కలెక్టర్లతో సమీక్ష అనంతరం స్పష్టతనిచ్చిన ఎస్ఈసీ
-చాలా జిల్లాల్లో వర్షాలు తగ్గాయని మెజారిటీ అధికారుల నివేదిక

ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 5వ తేదీన (రేపు) పోలింగ్ యథావిధిగా జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు ఈరోజు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎస్ఈసీ ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. 'మురసు' తుపాను కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడతాయనే ప్రచారం జరిగింది. పోలింగ్ నిర్వహణకు పరిస్థితులు అనుకూలంగా లేవని కొందరు కలెక్టర్లు కూడా నివేదించడంతో, దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఎస్ఈసీ సమీక్ష చేపట్టింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా... వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా తీశారు. చాలా జిల్లాల్లో వర్షాలు తగ్గుముఖం వట్టాయని, పోలింగ్ నిర్వహణకు పెద్దగా ఇబ్బందులు లేవని మెజారిటీ కలెక్టర్లు ఎస్ఈసీకి నివేదించారు. ఒకటి రెండు చోట్ల మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్‌కు అనుకూల వాతావరణమే ఉందని



నిర్ధారించుకున్న ఎస్ఈసీ... ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో నవంబర్ 5న పోలింగ్, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు జరగనుంది.

స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభంజనం.. సీఎం చంద్రబాబును కలిసిన పల్లా

-మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం
-సీఎం చంద్రబాబును కలిసి అభినందనలు తెలిపిన పల్లా శ్రీనివాసరావు
-అభివృద్ధి, సంక్షేమ పాలనకే ప్రజలు మద్దతిచ్చారని వెల్లడి
-ఈ తీర్పుతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్న పల్లా

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సాధించిన ఘన విజయంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నేడు ఆయన అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకే ప్రజలు మద్దతు పలికారన్నారు. విధ్వంసాలు, కుట్రలతో కూడిన తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించరని ఈ తీర్పుతో స్పష్టమైందని ఆయన పేర్కొన్నారు. కూటమి విజయానికి కృషి చేసిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలకు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు పల్లా అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితాలు తమపై మరింత బాధ్యతను పెంచాయని, మరింత



వినయంతో, అంకితభావంతో పనిచేయాలనే సంకల్పాన్ని ఇచ్చాయని ఆయన వ్యాఖ్యానించారు.

దక్షిణ భారత పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బాబు రావుకు స్వర్ణ పతకం

-457.5 కేజీల బరువును ఎత్తి అద్భుత ప్రతిభ.. శ్రీనివాస హైస్కూల్‌కు, వేంపల్లెకు గర్వకారణం

వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త):

దక్షిణ భారత స్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వేంపల్లెలోని శ్రీనివాస హైస్కూల్ అకడమిక్ డీన్ బాబు రావు స్వర్ణ పతకం సాధించి సత్తా చాటారు. కేరళ రాష్ట్రం కన్నూర్‌లో నవంబర్ 1న నిర్వహించిన ఈ పోటీల్లో అండర్-59 కేజీల ఓపెన్ కేటగిరీలో పాల్గొని ఈ ఘనత సాధించారు.ఈ పోటీల్లో బాబు రావు స్క్వాట్ విభాగంలో 182.5 కేజీలు, బెంచ్ ప్రెస్‌లో 82.5 కేజీలు, డెడ్‌లిఫ్ట్‌లో 192.5 కేజీల బరువును ఎత్తి మొత్తం 457.5 కేజీలతో అద్భుత ప్రదర్శన కనబరిచారు. స్వర్ణ పతకం సాధించి పాఠశాలతో పాటు వేంపల్లె ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చారు.ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ తన పవర్‌లిఫ్టింగ్ ప్రయాణంలో మార్గదర్శకత్వం అందించి, నిరంతరం ప్రోత్సహించిన కడప జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్‌కే వ్యాలీ ఐఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ బాలగోవింద్ తివారీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే శ్రీనివాస హైస్కూల్ కరస్పాండెంట్ పి. కేశవులు, డైరెక్టర్ పి. చంద్రబాబు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు.పాఠశాల కరస్పాండెంట్ పి. కేశవులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూనే క్రీడారంగంలోనూ ప్రతిభ చాటుతూ స్వర్ణ పతకం సాధించడం అభినందనీయమన్నారు.పాఠశాల డైరెక్టర్ పి. చంద్రబాబు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్న పాఠశాల ఆశయానికి బాబు రావు విజయం నిదర్శనమన్నారు. పట్టుదల, క్రమశిక్షణతో సాధించిన ఈ విజయం పాఠశాలకు, ప్రాంతానికి గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు ఏకాగ్రత, దృష్టి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని,



జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు దోహదపడతాయని తెలిపారు.

ప్రతి గ్రామంలో క్రైస్తవ శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

-క్రైస్తవులపై దాడులు, చర్చిల కూల్చివేతలు, తప్పుడు కేసులను అరికట్టాలి!

-చర్చిల మరమ్మతులకు రూ.3 లక్షలు కేటాయించాలి

-పాస్టర్ల గౌరవ వేతనం రూ.10 వేలకు పెంచాలి.

-క్రైస్తవుల సమస్యలపై గవర్నర్‌కు వినతి పత్రం అందించిన డాక్టర్ కోలా ప్రసాద్

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 4

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, క్రైస్తవులపై జరుగుతున్నట్లు దాడులు, చర్చిల కూల్చివేతలు, ప్రార్థనా మందిరాలపై దాడులు, క్రైస్తవులపై ఫిర్యాదులు నమోదవుతున్నాయని ఆరోపిస్తున్న తప్పుడు కేసులు తదితర అంశాలపై యునైటెడ్ క్రిస్టియన్ ఇండియా కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కోలా ప్రసాద్ నేతృత్వంలో క్రైస్తవ ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎన్. అబ్దుల్ నజీర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తగిన చర్యలు చేపట్టేలా చూడాలని కోరడం జరిగిందన్నారు.క్రైస్తవులపై దాడులను అరికట్టాలిరాష్ట్రంలో క్రైస్తవులు, పాస్టర్లు, మతపెద్దలపై జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న దాడులపై నిష్పక్షపాత విచారణ జరిపించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయనకు తెలిపారు. క్రైస్తవ సమాజానికి భద్రత కల్పించాలి కోరడం జరిగిందన్నారు.చర్చిలు, ప్రార్థనా మందిరాల కూల్చివేతలను అరికట్టాలి,చర్చిలు, ప్రార్థనా మందిరాలపై దాడులు, చట్టవిరుద్ధమైన కూల్చివేతలను నిరోధించాలి అని , ప్రార్థనా మందిరాలకు సంబంధించిన వివాదాల్లో చట్టబద్ధమైన విధానాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి కోరడం జరిగిందన్నారు. క్రైస్తవులపై తప్పుడు కేసులను నిరోధించాలి అని,చర్చిల మరమ్మతులకు రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించాలి కోరడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని మరమ్మతులు అవసరమైన చర్చిలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్కో చర్చికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలి తెలపడం జరిగిందన్నారు.ప్రతి గ్రామంలో క్రైస్తవ శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి అని,క్రైస్తవుల అంత్యక్రియల నిర్వహణకు అనేక ప్రాంతాల్లో స్థల సమస్యలు ఎదురవుతున్నందున, ప్రతి గ్రామంలో క్రైస్తవ శ్మశానవాటిక కోసం తగిన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలి అని. ఇప్పటికే ఉన్న శ్మశానవాటికలను ఆక్రమణల నుంచి పరిరక్షించి, అవసరమైన



మౌలిక సదుపాయాలు కల్పించాలి అని కోరడం జరిగిందన్నారు.పాస్టర్ల గౌరవ వేతనం రూ.5,000 నుంచి రూ.10,000కు పెంచాలి అని కోరడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ, సమానత్వం, భద్రత హక్కులు పరిరక్షించ బడాలికోరడం జరిగిందన్నారు. క్రైస్తవ సమాజానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా, చట్టపరమైన మార్గాల్లో పోరాటం చేయడం జరుగుతుందన్నారు. పివిఎల్ గవర్నర్కు వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ కోలా ప్రసాద్

అయ్యప్ప ఆలయంలో విశేష పూజలు, అన్నదాన కార్యక్రమాలు

-దీక్షా సమయంలో నియమాలను భక్తిశ్రద్ధలతో పాటించాలి

-గురు స్వామి వెంకట్రామిరెడ్డి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 4

అయ్యప్ప ఆలయంలో బుధవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి పంచామృతాభిషేకం అన్నదాన కార్యక్రమాలతో కూడిన విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా స్వామివారికి గురు స్వామి వెంకటరామిరెడ్డి మరియు ఆలయ ప్రధాన అర్చకులు పుష్పేంద్ర గౌతమ్ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, అష్టోత్తరం అనంతరం ప్రత్యేక అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వగా అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం ధ్వనించింది. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ దీక్షా సమయంలో కఠినమైన నియమాలను భక్తిశ్రద్ధలతో మరియు నిబద్ధతతో ఆచరించడం ద్వారానే స్వామి వారి అనుగ్రహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ఆధ్వర్యంలో అనేకమంది మాలాధారణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం అయ్యప్ప భక్త జనానికి మధ్యాహ్న భోజనం మరియు రాత్రికి అల్పాహార ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వన్నికల బరిలో గెలుపు ఓటములు సహజం

-పరాజితులను పరామర్శించిన తూగుట్ల మధుసూదన్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 4

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పురపోరులో ప్రత్యర్థులను టీటుగా ఎదుర్కొని పరాజయం పాలైన అభ్యర్థులను పరామర్శించి అధైర్య వడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని 15వ వార్డు అభ్యర్థి శివ మరియు 6వ వార్డు బాలుడు తదితరులను 33వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తూగుట్ల మధుసూదన్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, ఈ కష్టసమయంలో వారి కుటుంబాలకు తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాజకీయాలకు అతీతంగా



ఆప్యాయత, ఆత్మీయతతో మీకు ఎల్లప్పుడూ మేమున్నామనే నమ్మకాన్ని కల్పించే ప్రయత్నం చేశారు. ప్రజాసేవలో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరికీ అండగా నిలవడమే లక్ష్యంగా ముందుకు



వెళ్తామని, మనుషుల మధ్య బంధాలు ముఖ్యం... పదవులు, గెలుపోటములు కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.


తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి 1వ డివిజన్ నూతన కార్పొరేటర్ కాయం వెంకటరత్నం

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 04 నవంబర్

తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని తిరుపతి నగరపాలక సంస్థ 1వ డివిజన్ నూతన కార్పొరేటర్ కాయం వెంకటరత్నంమర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి సహకరించిన ఛైర్మన్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలుపొందిన నూతన కార్పొరేటర్ కాయం వెంకటరత్నం గారిని తుడా ఛైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి అభినందించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు



ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, డివిజన్ పరిధిలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి నిరంతరం ప్రజాసేవలో



ముందుండాలని సూచించారు.

తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డితో నూతన కూటమి కార్పొరేటర్ల ఆత్మీయ భేటీ డివిజన్ల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా సమష్టి అడుగులు

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 4 నవంబర్

తిరుపతి నగర అభివృద్ధిలో కూటమి మార్క్ చూపించేందుకు నూతన ప్రజాప్రతినిధులు సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగానే తిరుపతి కార్పొరేషన్ 43వ డివిజన్ కూటమి తెదేపా కార్పొరేటర్ దొడ్డారెడ్డి అనిత గారు, 44వ డివిజన్ కూటమి భాజపా కార్పొరేటర్ మద్దేరి కరుణాకర్ రెడ్డి గారు తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గెలుపునకు సహకరించిన కూటమి పెద్దలకు, ముఖ్యంగా ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి గారికి కార్పొరేటర్లు దొడ్డారెడ్డి అనిత గారు, మద్దేరి కరుణాకర్ రెడ్డి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ లను అభినందనలు తెలిపి రాబోయే రోజుల్లో ఆయా డివిజన్లలో చేపట్టబోయే అభివృద్ధి




కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి సమన్వయంతో సాధించిన ఈ విజయాన్ని ప్రజలకు సువరిపాలన అందించడం ద్వారా సార్థకం చేయాలని తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు. తిరువతి సుందరీకరణలో భాగంగా 43, 44 డివిజన్లకు ప్రత్యేక



ప్రాధాన్యతనిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఛైర్మన్ గారి మార్గదర్శకత్వంలో డివిజన్ ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తామని నూతన కార్పొరేటర్లు ఇరువురూ పేర్కొన్నారు.

కమల్ అమృత్ వాణి-306



సంకేతమార్గమజ్ఞాత్వా వేగయానం వినాశకమ్।
నియమజ్ఞానసంయుక్తం సురక్షితం భవేద్గతిః॥

తాత్పర్యం: రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వేగం కంటే అవగాహన ముఖ్యం.ట్రాఫిక్ సంకేతాలు ప్రతి ఒక్కరి భద్రత కోసం ఏర్పాటు చేయబడతాయి.వాటిని నిర్లక్ష్యం చేయడం మన ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకూ ప్రమాదకరం.వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించడం తీవ్రమైన నిర్లక్ష్యం.హెల్మెట్, సీటుబెల్ట్ వంటి రక్షణ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలి.పాదచారులకు,సైకిల్ ప్రయాణికులకు తగిన దారి ఇవ్వాలి.పాఠశాలలు,ఆసుపత్రుల సమీపంలో మరింత జాగ్రత్తగా వాహనం నడపాలి.కొన్ని నిమిషాలు ఆదా చేయాలనే తొందరలో జీవితాన్నే ప్రమాదంలోకి నెట్టకూడదు. బాధ్యతాయుతమైన ప్రయాణమే సురక్షిత కుటుంబానికి, సమాజానికి రక్షణ కవచం.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

కందుల శివానందరెడ్డికి ఘన నివాళి

-గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక విద్యాభివృద్ధికి విశేష కృషి.. ఆయన సేవలను స్మరించుకున్న ఐటీఐ సిబ్బంది, విద్యార్థులు



వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త):

మాజీ శాసనసభ్యులు, విద్యాసంస్థల అధినేత కీర్తిశేషులు కందుల శివానందరెడ్డి వర్ధంతి సందర్భంగా వేంపల్లెలోని కందుల ఓబులరెడ్డి ఐటీఐలో సిబ్బంది, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసాదరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రిన్సిపల్ ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సైతం సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కందుల శివానందరెడ్డి విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన స్థాపించిన విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసించి, నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది చంద్రశేఖర్, వెంకటరెడ్డి, ప్రభాకర్ నాయుడు, నరసింహారెడ్డితో పాటు విద్యార్థులు పాల్గొని కందుల శివానందరెడ్డికి ఘన నివాళులర్పించారు.

స్థానిక సంస్థల్లో గెలుపు బలుపు కాదు.. వాపు మాత్రమే!

-స్థానిక ఎన్నికల ఫలితాలపై కూటమి నేతలు ఉబ్బితబ్బిబ్బు కావొద్దు.. నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి: డాక్టర్ తులసిరెడ్డి

వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త):



స్థానిక సంస్థల్లో సాధించిన గెలుపు బలుపు కాదని, కేవలం వాపు మాత్రమేనని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయాలను చూసి కూటమి నాయకులు ఉబ్బితబ్బిబ్బు కావాల్సిన అవసరం లేదన్నారు.చాలా ప్రాంతాల్లో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని ఆరోపించారు. 2021లో వైఎస్సార్‌సీపీ సాధించిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ప్రస్తుత ఎన్నికల్లో కూటమి పార్టీలకు వచ్చిన ఫలితాలు తక్కువేనని పేర్కొన్నారు. 2021లో వైఎస్సార్‌సీపీ 13 మున్సిపల్ కార్పొరేషన్లలో 13, మొత్తం 87 మున్సిపాలిటీలకు గాను 84 చోట్ల, 13 జిల్లా పరిషత్‌లలోనూ విజయం సాధించిందని గుర్తుచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో కూటమి పార్టీలు 13 మున్సిపల్ కార్పొరేషన్లకు గాను 12 చోట్ల, 87 మున్సిపాలిటీలకు గాను 82 చోట్ల మాత్రమే గెలిచాయని వివరించారు. అప్పుడూ ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదని, ఇప్పుడూ అదే పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు.స్థానిక సంస్థలు నిధులు, విధులు, అధికారాలు లేక నిర్వీర్యమై ఉత్సవ విగ్రహాలుగా మారాయని తులసిరెడ్డి విమర్శించారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించి గ్రామీణ స్థానిక సంస్థలకు, 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం 12వ షెడ్యూల్‌లోని 18 అంశాలకు సంబంధించి పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేయాల్సి ఉందన్నారు.అయితే ఇప్పటివరకు ఆ దిశగా తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కనీసం ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల ప్రకారం స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేసి వాటిని బలోపేతం చేయాలని కోరారు. అప్పుడే పూజ్య బాపూజీ ఆశించిన గ్రామ స్వరాజ్యం సాకారమవుతుందని డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు

జెడ్పీటీసీ ఎన్నికలు, బైండోవర్, ఇతర కేసుల్లో వైసీపీ టార్గెట్‌గా అరెస్టులు

-అరెస్టులపై రూరల్ సీఐని ప్రశ్నించిన ఎంపీ అవినాష్ రెడ్డి

లింగాల కదిలించే వార్త నవంబర్ 4



స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని గురువారం మండల పరిధిలో జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ వేల వైసీపీ శ్రేణుల అక్రమ అరెస్టులపై జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రూరల్ సిఐ శాంతి లాల్ ని ప్రశ్నించారు. జడ్పిటిసి ఎన్నికలవేళ లింగాల మండలంలో పలువురు వైసీపీ నాయకుల ముందస్తు అరెస్ట్ విషయం తెలుసుకున్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లింగాల పోలీసు స్టేషన్ కి చేరుకొని వైసీపీ అరెస్టుపై ప్రశ్నించగా విచారించి పంపిస్తాం అన్న పోలీసుల సమాధానానికి తమ పార్టీ నాయకులను వదిలే వరకు స్టేషన్ వద్దే ఉంటానని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పట్టుబట్టడం జరిగింది.

తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి 14వ డివిజన్ నూతన కార్పొరేటర్ గుర్రం బాలయ్య





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 04 నవంబర్

తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని తిరుపతి నగరపాలక సంస్థ 14వ డివిజన్ నూతన కార్పొరేటర్, కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుర్రం బాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు 14వ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన సందర్భంగా,తుడా ఛైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. తన గెలుపునకు సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు డివిజన్ ప్రజలకు ఈ సందర్భంగా గుర్రం బాలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేస్తున్న.

-జనసేన తెలుగుదేశం బిజెపి అభ్యర్థులను గెలిపించండి.

-అభివృద్ధి సంక్షేమానికి ఓటు వేయండి. చిత్తూరు ఎంపీ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 04 నవంబర్

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం ఖాయం., సర్వరంగ సమగ్ర అభివృద్ధి సాధించటం ఖాయం. పవన్ కళ్యాణ్ గారు చంద్రబాబు నాయుడు గారు బలపరిచిన అభ్యర్థులను., గెలిపించమని మన:పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.కూటమి అభ్యర్థులుగా జనసేన పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులను తప్పక ఆదరిస్తారని హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను

సుస్థిరమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

-పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి: ఐసీడీఎస్ సూపర్వైజర్ డా. స్వర్ణలత



వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త):

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ సుస్థిరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ డా. స్వర్ణలత పిలుపునిచ్చారు. బుధవారం వేంపల్లె పట్టణంలోని కాపువీధి అంగన్వాడీ కేంద్రంలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటిని పొదుపుగా వినియోగించడం, విద్యుత్ ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని సూచించారు.అదేవిధంగా పోషకాహారం తీసుకోవడం, ఆహార వృథాను అరికట్టడం, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎన్నికల సందడి

-లింగాల, వేముల, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం

-పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,భద్రతా చర్యలు

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 4

పులివెందుల నియోజకవర్గంలో స్థానిక సంస్థల సమరానికి రంగం సిద్ధమైంది.నియోజకవర్గ వరిధిలోని లింగాల, వేముల, పులివెందుల జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,భద్రతా చర్యలు,సిబ్బంది నియామకం వంటి కీలక ప్రక్రియలను అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో వర్యవేక్షించి పూర్తి చేశారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ వెబ్‌కాస్టింగ్, అదనపు సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా వటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే విడతల వారీగా శిక్షణా కార్యక్రమం పూర్తయినాయి. ?ముఖ్య నియోజకవర్గమైన పులివెందులలో మూడు జడ్పీటీసీ స్థానాల ఎన్నికలు కావడంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ?వైస్సార్సీపీ సంక్షేమ పథకాలు, స్థానికంగా ఉన్న పట్టును నమ్ముకుని విజయమే లక్ష్యంగా ప్రచార వ్యూహాలను రచిస్తోంది. ?టీడీపీ – కూటమి స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాతిపదికన ఓటర్లను ఆకట్టుకునేందుకు క్షేత్రస్థాయిలో గడవగడవకూ ప్రచారాన్ని వేగవంతం చేసింది. ?గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల వరున సమావేశాలతో వల్లెల్లో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది.అధికారులు ?ఎన్నికల నియమావళి (కోడ్) కచ్చితంగా అమలయ్యేలా నిఘా బృందాలు పనిచేస్తున్నాయని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేంపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

-ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా చర్యలు..

ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేంపల్లి పట్టణంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టింది.వేంపల్లి సీఐ నరసింహులు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ఏపీఎస్పీ బలగాలు కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఎన్నికల బందోబస్తులో భాగంగా మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దించి అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.





ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని పోలీసులు సూచించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటోందని జిల్లా పోలీసు కార్యాలయం వెల్లడించింది.

దేశానికే ఆదర్శంగా నిలిచేలా తిరుమలలోని వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ అభివృద్ధి

-టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి

తిరుమల కదిలించే వార్త 4 నవంబర్

తిరుమలలోని వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ ను దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచేలా అభివృద్ధి చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ లో బుధవారం ఆయుధపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ల్యాబ్‌లోని కార్యకలాపాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు. సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చి 21న ప్రారంభించిన ఈ ఫుడ్ అండ్ వాటర్ అనాలసిస్ ల్యాబొరేటరీని ఎఫ్ఎస్ఎస్ఏఐ సహకారంతో కేవలం 11 నెలల్లోనే అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని ఇతర ఆలయాలు, దేవాదాయ సంస్థల్లో లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ ల్యాబ్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. ల్యాబ్ నిర్వహణ కోసం ప్రస్తుతం అంతర్గత సిబ్బందితో పాటు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ నుంచి డిప్యుటేషన్‌పై తీసుకున్న సిబ్బందితో కలిపి మొత్తం 34 మంది పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో ల్యాబ్ నిర్వహణకు మరో ఎనిమిది మంది అవసరమని, త్వరలో వారిని కూడా నియమించి మొత్తం 42 మంది అర్హత కలిగిన సిబ్బందితో అన్ని విభాగాలను నిర్వహించనున్నట్లు వివరించారు. టీటీడీకి అవసరమైన ఆహార పదార్థాల కొనుగోలు దశ నుంచే నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అదనపు ఈవో తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సిబ్బందితో నమూనాలను సేకరించి పరీక్షించిన అనంతరమే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పదార్థాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వంట పూర్తయిన తర్వాత కూడా ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో సుమారు 2,500 ఆహార నమూనాలను సేకరించి పరీక్షించినట్లు తెలిపారు. ప్రతిరోజూ తాగునీటి నమూనాలను కూడా పరీక్షిస్తున్నట్లు వివరించారు. లడ్డూ నాణ్యతను పరిశీలించేందుకు సుమారు 11 రకాల పారామీటర్లను పరీక్షించే అత్యాధునిక పరికరాలు ల్యాబ్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చిన్న, పెద్ద లడ్డూలలో జీడిపప్పు పరిమాణం, తేమ శాతం, నీటి శాతం, చక్కెర, సిరప్ తదితర అంశాలను కూడా విశ్లేషించే సదుపాయ ఉందన్నారు. లడ్డూలోని పోషక విలువలను సైతం అంచనా వేయగలుగుతున్నట్లు తెలిపారు. సాంబార్ రైస్, వండిన అన్నం, కొనుగోలు చేసే బియ్యం, డ్రై ఫ్రూట్స్ తదితర పదార్థాల నాణ్యతను ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాల ప్రకారం పరీక్షిస్తున్నట్లు తెలిపారు. డ్రై ఫ్రూట్స్‌లో ముక్కల నాణ్యత, పొడి శాతం వంటి అంశాలను పరిశీలించి ప్రమాణాలకు అనుగుణంగా లేని పదార్థాలను తిరస్కరిస్తున్నట్లు వివరించారు. అలాగే నెయ్యి నమూనాలను ప్రతిరోజూ సేకరించి పరీక్షించిన తర్వాతే వినియోగానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకపోతే సరఫరాదారులపై చర్యలు, బ్లాక్‌లిస్ట్ చేసే అవకాశం ఉండటంతో వారు కూడా ముందస్తుగా పరీక్షలు నిర్వహించి నాణ్యమైన పదార్థాలను సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా సరఫరా చేసిన పదార్థాల్లో దాదాపు 99 శాతం వరకు ఎలాంటి తిరస్కరణలు ఎదురుకాలేదని పేర్కొన్నారు.



తిరుమలలో నిరంతరం కొనసాగుతున్న అన్నప్రసాదం, లడ్డూ తయారీ, తాగునీటి సరఫరా వంటి కార్యకలాపాల్లో నాణ్యతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు ఈవో తెలిపారు. అర్హత కలిగిన సిబ్బంది, అత్యాధునిక పరికరాలు, నిర్దిష్ట పరీక్షా విధానాలతో ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలను పక్కాగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ల్యాబ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించామని తెలిపారు. భక్తులకు అత్యుత్తమ నాణ్యతతో కూడిన ఆహారం, తాగునీరు అందించే విషయంలో టీటీడీ దేశానికే ఆదర్శంగా నిలిచేలా ఈ ల్యాబ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ హెల్త్ డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, ప్రొక్యూర్‌మెంట్ జీఎం శ్రీ ఉమాశంకర్, ల్యాబ్ క్వాలిటీ మేనేజర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి



-ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

-జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు

బందోబస్తు ఏర్పాటు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

తిరుపతి కదిలించే వార్త 4 నవంబర్



తిరుపతి,జిల్లాలో రేపు నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్. వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సంయుక్తంగా తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక ఎస్.జి.ఎస్. ఆర్ట్స్ కాలేజ్ నందు ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎన్.వెంకటేశ్వర్ జిల్లా ఎస్.పి. ఎల్.సుబ్బరాయుడుతో కలసి పరిశీలించి ఎన్నికల విధుల నిర్వహణపై వలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ.... జిల్లా వ్యాప్తంగా 35 మండలాల్లో 35 జెడ్పీటీసీ స్థానాలకు గాను 4 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయని మరియు 444 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి 142 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో సుమారు 11,70,397 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. జిల్లాలో మొత్తం 712 పోలింగ్ స్టేషన్ లొకేషన్ల వరిధిలో 1,505 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 760 పోలింగ్ స్టేషన్లను సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేసామని, మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను వీడియో రికార్డింగ్ ద్వారా పర్యవేక్షించనున్నమన్నారు. జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన భద్రతా మైక్రో ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల సున్నితత్వాన్ని బట్టి ప్రత్యేక స్ట్రైకింగ్ టీమ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యూ లైన్లు, బ్యారికేడ్లు ఏర్పాటు చేశామని, బాలింతలు, గర్భిణీలు, వృద్ధులు, దివ్యాంగులు త్వరగా ఓటు వేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఓటర్లకు ఓటరు స్లిప్పులు వంపిణీ చేసినట్లు, ఓటరు స్లిప్పు లేనివారు ఎన్నికల సంఘం నిర్దేశించిన 22 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... గతంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల తరహాలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా అత్యంత ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వసతులు కల్పించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణకు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులను అందుబాటులో ఉంచామన్నారు. సమస్యాత్మక మండలాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ స్థాయి అధికారులను ప్రత్యేకంగా విధుల్లో నియమించినట్లు వివరించారు.

ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రతి ఓటరు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్.డి.ఓ రాం మోహన్, జడ్.పి డిప్యూటీ సి.ఈ.ఓ రమణప్రసాద్, డ్వామా ఎ.పి.డి. ప్రభావతి, తిరుపతి రూరల్ తహశీల్దార్ జనార్ధన్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కార్పొరేటర్ 45 వ వార్డు విజయలక్ష్మి భారీ ఊరేగింపు





తిరుపతి కదిలించే వార్త 4 నవంబర్

తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలలో 45 వార్డు టిడిపి మన్యం విజయలక్ష్మి.. 1302 ఓట్లతో భారీ మెజార్టీతో గెలిచినది అభినందించారు. టిడిపి సీనియర్ నాయకుడు మన్యం శ్రీనివాసులు తిరుపతి వార్డు లో 45 వార్డులో ఆరు డివిజన్లో మేళతాళాలతో మన్యం విజయలక్ష్మి వీధుల్లో హారతులు సన్మానాలు బొకేలు భారీ ఎత్తు సత్కరించారు వార్డు ప్రజలు పలకరించారు విజయలక్ష్మి కి కంగ్రాజులేషన్స్ అభినందించారు. సెక్రటరీ యువరాజ్. మునిశంకర్. స్వామి. సూరి. లక్ష్మీనారాయణ.సురేష్ జి సి రెడ్డి హేమారెడ్డి. సూరి. రాము వరలక్ష్మి. లక్ష్మి. అనిత. భూషణ్ .సూర్య కుమార్. మోహన్. చిట్టిబాబు. అడ్వకేట్ గౌరీ శంకర్. వెంకటేష్.టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలమాలతో సెలవులతో సత్కరించారు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్









కాకినాడ నవంబర్ 4 (కదిలించే వార్త):

జిల్లాలో స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకమైన ఓటింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను బుధవారం స్థానిక సంస్థల జిల్లా రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. జిల్లాలోని ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక పంపిణీ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సిబ్బందికి అవసరమైన సామగ్రిని అందజేసే ప్రక్రియ, పంపిణీ కేంద్రాల వనితీరును, అక్కడి వసతులను జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కాకినాడ గ్రామీణ మండలం ఏపీఎస్పీ 3వ బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పిఠాపురం బాదం మాధవరావు బాలికల ఉన్నత పాఠశాల, గండేపల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెద్దాపురం మహారాణి కళాశాల, కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని కేంద్రాలను జాయింట్ కలెక్టర్ నేరుగా పరిశీలించి అక్కడి భద్రతా ఏర్పాట్లను, సామాగ్రి అందజేత ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. ఓటింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల వద్ద సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పోలింగ్ అధికారులకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల బ్యాలెట్ పత్రాలు, వేలికి వేసే చెరిగిపోని సిరా, స్టాంపులు, సీలింగ్ మైనం, కవర్లు, నివేదిక పత్రాలు సమగ్ర ఓటర్ల జాబితాలతో కూడిన ప్రత్యేక సంచీలునుశసిబ్బంది తమకు కేటాయించిన సామగ్రిని జాబితా ప్రకారం సరి చూసుకుని తీసుకోవాలని జేసీ ఆదేశించారు. సామాగ్రిని స్వీకరించిన ఓటింగ్ సిబ్బంది, భద్రతా బలగాలతో కలిసి కేటాయించిన ప్రత్యేక వాహనాల్లో సురక్షితంగా తమ ఓటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్స్ వద్ద నిరంతరం కెమెరాల నిఘాతో పాటు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తతతో వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిశీలనలో జేసీ వెంట ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను వేళ మానవత్వం చాటిన కందుల చిట్టిబాబు







-వరద సమయంలో ప్రజలకు అండగా నిలిచిన వైనం

గండేపల్లి నవంబర్ 04 (కదిలించే వార్త):

తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు నిండిపోయి, జెడ్. రాగంపేట గ్రామంలోని ఎస్సీ పేటలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపై వరద నీరు ప్రవహించడంతో పాటు ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్న పరిస్థితిని గమనించిన కందుల చిట్టిబాబు వెంటనే స్పందించి సహాయక చర్యలకు శ్రీకారం చుట్టారు. చెరువు నిండిపోవడంతో నీరు గ్రామంలోకి ప్రవేశించి, ముఖ్యంగా చెరువుకు సమీపంలో ఉన్న ఎస్సీ పేట ఇళ్లు ముంపునకు గురయ్యే ప్రమాదాన్ని గుర్తించిన చిట్టిబాబు అర్ధరాత్రి సైతం వెనుకడుగు వేయకుండా రంగంలోకి దిగారు. చెరువులో నీరు ప్రవహించే మార్గానికి అడ్డంగా వడి ఉన్న పామాయిల్ చెట్ల దుంగలను ట్రాక్టర్ సహాయంతో తొలగించి వరద నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. అయినప్పటికీ ఉదయం కురిసిన వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరడంతో మరోసారి స్పందించి జేసీబీ సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, కొట్టుకొచ్చిన చెట్ల దుంగలను తొలగించారు. అవసరమైన చోట కాలువలకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించి, గండ్లు కొట్టి నీరు బయటకు వెళ్లేలా నిరంతరం పర్యవేక్షించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వీధుల్లో తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తన పంతు కృషి చేశారు. మరోవైపు భారీ వర్షాల కారణంగా బాధిత కుటుంబాలు వంట చేసుకునేందుకు కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించి ఉదయం, సాయంత్రం భోజనాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందించారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ, సహాయక చర్యలతో పాటు భోజన సదుపాయం కల్పించడం ద్వారా కందుల చిట్టిబాబు మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రజలకు ఆపద వచ్చినప్పుడు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని చాటుతూ, అర్ధరాత్రి నుంచి వర్షంలోనే నిరంతరం శ్రమించిన కందుల చిట్టిబాబు సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

సాహసి విద్యార్థిని లక్ష్మిని పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి







-లక్ష్మికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో ఆరా

-స్నేహితురాలిని రక్షించేందుకు చూపిన తెగువను అభినందించిన ఎమ్మెల్యే

-బాధిత బాలికలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఎమ్మెల్యే

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అమానుష దాడి ఘటనలో ధైర్యంగా వ్యవహరించిన విద్యార్థిని లక్ష్మిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరామర్శించారు. ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వదో తరగతి విద్యార్థిని లక్ష్మిని పరామర్శించారు. లక్ష్మి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సూపరింటెండెంట్, చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ లక్ష్మి ఆరోగ్యం ప్రస్తుతం చాలా బాగుందని, చికిత్సకు ఆమె శరీరం చక్కగా స్పందిస్తోందన్నారు. వైద్యుల నివేదిక ప్రకారం మరో రెండు మూడు రోజుల్లోనే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందన్నారు. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ఉన్మాది దాడి నుండి తోటి స్నేహితురాలిని కాపాడేందుకు లక్ష్మి ప్రదర్శించిన అసాధారణ ధైర్యాన్ని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఇంత చిన్న వయసులో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శనీయమన్నారు. బెంగళూరులో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న మరో బాలిక ఆరోగ్యం కూడా క్రమంగా మెరుగవుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారని.. బాలిక ఆరోగ్య పరిస్థితిని, వైద్య సేవలను ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పాఠశాల విద్యార్థినులపై ఇలాంటి దారుణమైన దాడి జరగడం అత్యంత అమానుషమన్నారు. కూటమి ప్రభుత్వం బాధిత బాలికల కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తుందని, వైద్య ఖర్చులతో పాటు లక్ష్మి భవిష్యత్తు చదువుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

వైసీపీ నాయకుల దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదు







-అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరిక

-వైసీపీ దాడిలో గాయపడిన వారికి ఎమ్మెల్యే పరామర్శ

-వైసీపీ గెలవగానే కూటమి నేతలపై దాడి చేశారన్న దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం నగరంలో వైసీపీ గెలుపు తర్వాతా ఆ పార్టీ నాయకులు చేసిన దాడులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కూటమి ప్రభుత్వం బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మేయర్ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీ నాయకులు మళ్లీ అరాచక పర్వానికి తెరలేపారన్నారు. కూటమి కార్యకర్తలపై జరుగుతున్న దాడులను సహించేది లేదన్నారు. నిన్న సాయంత్రం నుంచి నగరంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులను లక్ష్యంగా చేసుకుని వైసీపీ శ్రేణులు దౌర్జన్యాలకు తెగబడ్డాయని ఆయన మండిపడ్డారు. 3వ డివిజన్ అభ్యర్థి రాధాపై మహిళ అని కూడా చూడకుండా దాదాపు 35 మంది వైసీపీ గుండాలు ఇష్టానుసారంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. అదేవిధంగా 29వ డివిజన్ పరిధిలోని జగదీష్ నివాసంలోకి అక్రమంగా చొరబడి, వారి కుటుంబ సభ్యులైన మహిళలపై సైతం భౌతిక దాడులకు దిగడం వైసీపీ రాక్షస ఆనందానికి పరాకాష్ట అని విమర్శించారు. గత 2019 నుండి 2024 వరకు ఐదేళ్లపాటు సాగిన అరాచక పాలనలో వైసీపీ శ్రేణులు ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడ్డాయో రాష్ట్ర ప్రజలందరూ చూశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గుర్తు చేశారు. ఎన్నికల్లో గెలిచిన అహంకారంతో ఇవ్వుడు మళ్లీ పాత పద్ధతుల్లోనే దాడులకు దిగడం వారి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే నైజాన్ని తెలియజేస్తోందన్నారు. తమ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు ఎల్లప్పుడూ ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఉండాలని చెబుతారని.. కూటమి ప్రభుత్వం చట్టాన్ని గౌరవిస్తుందన్నారు. తాము వైసీపీ నాయకుల్లాగా దౌర్జన్యాలు చేసేవాళ్లం కాదని, చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ రౌడీయిజాన్ని ప్రజాక్షేత్రంలోనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని.. దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

టీడీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్ జన్మదిన వేడుకలు



వేంపల్లె నవంబర్ 4(కదిలించే వార్త):

టీడీఎన్ఎస్ఎఫ్ వేంపల్లి మండల అధ్యక్షుడు యాసిన్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేంపల్లిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగ కార్యకర్తలు, అభిమానులు యాసిన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనకు ఆయురారోగ్యాలు, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశోక్ (దిల్వాక్), బత్తల గంగరాజు,తాళ్లపల్లి అల్తాఫ్, రాహుల్, గంగాధర్ రెడ్డి, తన్వీర్, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కుబడి తీర్చుకున్న జె.బి. శ్రీనివాస్

వీర అభిమాని దివ్యాంగుడు నాగరాజు

-అరుణాచలేశ్వరునికి గిరిప్రదక్షిణ చేసి మొక్కు చెల్లింపు

తిరుపతి రూరల్ కదిలించే వార్త నవంబర్ 4



తిరువతి మేయర్‌గా కూటమి అభ్యర్థి గౌరవనీయులు శ్రీ జె.బి. శ్రీనివాస్ అన్న. అఖండ మెజారిటీతో విజయం సాధించాలని కోరుకుంటూ అరుణాచలేశ్వర స్వామికి మొక్కుకున్న ఆయన వీరాభిమాని, దివ్యాంగుడు నాగరాజు తన మొక్కుబడిని భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. తాను మనస్ఫూర్తిగా కోరుకున్న విధంగానే జె.బి. శ్రీనివాస్ అన్న తిరువతి మేయర్‌గా అఖండ మెజారిటీతో విజయం సాధించడంతో ఆనందం వ్యక్తం చేసిన నాగరాజు, అరుణాచలం చేరుకుని పవిత్ర గిరిప్రదక్షిణ నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి, తాను చేసుకున్న మొక్కును నెరవేర్చుకున్నారు. దివ్యాంగుడైనప్పటికీ తన అభిమాన నాయకుడి విజయంపై చూపిన అభిమానం, భక్తితో చేసిన గిరిప్రదక్షిణ పలువురి దృష్టిని ఆకర్షించింది. నాయకుడిపై ఉన్న నమ్మకం, అభిమానం, ఆధ్యాత్మిక విశ్వాసానికి నాగరాజు చేసిన ఈ మొక్కుబడి ఒక ప్రత్యేక ఉదాహరణగా నిలిచింది. జె.బి. శ్రీనివాస్ అన్న. విజయం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, అరుణాచలేశ్వరుని ఆశీస్సులతో ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని నాగరాజు ఆకాంక్షించారు.

వేంపల్లిలో ఎన్నికల ఆంక్షలు

-ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు.. పోలింగ్ ముగిసే వరకు నిషేధాజ్ఞలు

వేంపల్లె నవంబర్ 4 (కదిలించే వార్త)

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో వేంపల్లి మండలంలో పోలీసులు ఆంక్షలు విధించారు. నవంబర్ 5న జరిగే పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163, పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వేంపల్లి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ ఆంక్షల ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని స్పష్టం చేశారు. పోలీసుల అనుమతి లేకుండా మైకులు, లౌడ్‌స్పీకర్లు వినియోగించకూడదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించరాదని తెలిపారు. ఓటర్లు కాని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలను వేంపల్లి పట్టణం, గ్రామాల్లోకి ఆహ్వానించరాదని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఆటంకం కలిగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నిషేధాజ్ఞలు నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలి..

- రేపటి 5వ తేదీన పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి..

-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్..

- నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్..





అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రేపటి 5వ తేదీన జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి సంపూర్ణ సామగ్రి అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల అధికారులకు మెటీరియల్ పంపిణీ వేగంగా పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతానికి అయితే ఎటువంటి సమస్యలు లేవన్నారు. ఈరోజు సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం.. పోలింగ్ స్టాఫ్ చేరుకునే లొకేషన్స్ లో కూడా దానికి సంబంధించిన ఏర్పాట్లు, భోజనం ఏర్పాట్లు, వసతి లాంటి సౌకర్యాలు అన్నీ కూడా చేశామన్నారు. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా చక్కగా జరుగుతున్నాయని, ప్రతి చోట కూడా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో షామియానాలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది.. జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క పోలింగ్ బూత్ కి సంబంధించిన మెటీరియల్స్ ఆ పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రేపటి పోలింగ్ సంబంధించి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు కూడా చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, అన్ని ఏర్పాట్లు సజావుగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ అన్ని కేంద్రాలకు చేరేందుకు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు వేయండి డక్కుమళ్ళ. పాన్నూరు,

నవంబర్ 04 (కదిలించే వార్త)



అభివృద్ధికి బాటలు వేయండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఈరోజు జరగచున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికల్లో వైయస్సార్ సిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి, మనందరి భవిష్యత్తుకై, భావితరాల భవిష్యత్, సంక్షేమం, అభివృద్ధి కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డక్కుమళ్ల రవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికలలో అనేకమైన బూటకపు హామీలనుఇచ్చి, వాటిలో ఏ ఒక్కటి కూడా సక్రమముగా నెరవేర్చకుండా ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, మహిళలను, రైతులను, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలన్నిటిని తుంగలో తొక్కి అన్ని సామాజిక వర్గాల వారిని మోసంచేసిన ఈ దగాకోరు కూటమి ప్రభుత్వం గురించి ప్రజలందరూ కచ్చితంగా ఆలోచించాలని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటినా ప్రజలందరినీ అనేక విధములుగా ఇబ్బంది పెడుతున్న ఈ ప్రభుత్వం నిర్ణయాలు, ఏ రకముగా పేదలపై పిడుగులు గుప్పిస్తున్నాయని, రోజంతా కష్టపడి వచ్చిన కూలీ డబ్బులతో కేజీ బియ్యం కొనలేక పోతున్నారని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పాటు పెట్రోల్, డీజిల్,గ్యాస్ సిలిండర్ల ధరల వల్ల సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం పడతాఉంది, ఇప్పటికైనా ప్రతి ఒక్క ఓటరు విజ్ఞతతో, మంచి మనసుతో ఆలోచించి మంచి ప్రభుత్వం కోసం మీ పవిత్రమైన ఓటును పేదల వక్షాన నిలబడే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన ఫ్యాను గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేయాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కులాలకి, మతాలకి, పార్టీలకి అతీతంగా అర్హత ఉన్న ప్రతి పేదవాడికి, అన్ని సంక్షేమ పథకాలు అందే విధముగా భారతదేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా సచివాలయ వాలంటరీ వ్యవస్థను తీసుకుని వచ్చి జగనన్న మేనిఫెస్టోలో చెప్పిన పథకాలే కాకుండా చెప్పనివి కూడా అనేకం ఈ రాష్ట్రంలోని పేద ప్రజలకు అందించి వాళ్ళ కళ్ళల్లో ఆనందం చూసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ఈ రాష్ట్రంలో మీ అందరి చల్లని దీవెనలతో, ముఖ్యమంత్రిగా చేసుకోవాలనే తపనతో, జగనన్నకు తోడుగా ఉండాలన్న ఆలోచనతో, ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో మీ ముందుకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేవలం గ్రామ అభివృద్ధే, ప్రధాన లక్ష్యంగా పని చేయాలి అని తపన తప్ప పదవి కోసం కాదని, కేవలం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మీ, మీ గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేసే విధంగా, పేదల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని అంతేకాకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళుతూ,మీ కష్టాల్లో తోడుగా ఉండాలని, మన గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని మీ ముందుకు వచ్చిన ఎంపీటీసీ, జడ్పిటిసి, అభ్యర్థులందరికీ, మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి, వారందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించి, మీకు సేవ చేసే ఒక అవకాశం కల్పించమని, మంచి మనసుతో వారందరినీ దీవించి, ఆశీర్వదించమని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న మీ.డక్కుమళ్ళ రవికుమార్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాన్నూరు నియోజకవర్గం.

మైనర్ బాలికపై వేధింపులు తండ్రి ఫిర్యాదు.

పాన్నూరు, నవంబర్ 04 (కదిలించే వార్త)



పాన్నూరులో మైనర్ బాలికకు వేధింపులు.పోలీసుల నిర్లక్ష్యంపై ఎస్పీ, మహిళా కమిషన్‌కు ఫిర్యాదు? రంగంలోకి దిగి విచారణ చేపట్టిన జిల్లా సంక్షేమ అధికారులు.గుంటూరు జిల్లా పాన్నూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన వదవ తరగతి మైనర్ బాలిక స్కూలుకు వెళ్లే సమయంలో నలుగురు వ్యక్తులు అసభ్యంగా మాట్లాడుతూ, వికృత చేష్టలతో తీవ్రంగా వేధింపులకు గురిచేశారు.?ఈ ఘటనపై బాలిక తండ్రి 2025 సెప్టెంబర్ 25న పాన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేయకుండా, నిందితులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించి కేసును పక్కదారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.?స్థానిక పోలీసుల వద్ద న్యాయం జరగకపోవడంతో బాలిక తండ్రి గుంటూరు జిల్లా ఎస్పీ, రాష్ట్ర మహిళా కమిషన్ మరియు ఇతర ఉన్నతాధికారులను ఆశ్రయించారు. ?మహిళా కమిషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు బుధవారం గుంటూరు జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు వాసంతి, దుర్గాభవానీలతో పాటు పాన్నూరు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఏసిడిపిఓ విజయరాణి, సూపర్‌వైజర్ పద్మజ ఆ గ్రామాన్ని సందర్శించారు. బాధిత బాలికను, ఆమె తల్లిదండ్రులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత బాలికకు పూర్తిగా అండగా నిలుస్తామని, నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా చేచి న్యాయం చేస్తామని చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు వాసంతి, దుర్గాభవానీ భరోసా ఇచ్చారు.

కేంద్ర మంత్రితో కలిసి రాజా తుఫాను ప్రాంతాలు పరిశీలించారు. తెనాలి,



నవంబర్ 04 (కదిలించే వార్త)

రెండు తుఫాన్ల కారణంగా వంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి బుధవారం ఆయన పర్యటించారు. నీట మునిగిన పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రాబోయే 48 నుంచి 72 గంటల్లో పంట నష్టం అంచనాలను పూర్తి చేసి, ఏ ఒక్క రైతు పేరు మిస్ కాకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా భూయజమానులు సహకరించాలని కోరారు. పంటల బీమాపై రైతులు అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో నవంబర్ 5న శ్రీ సత్య సాయి జిల్లాలో పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ...

- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, నవంబర్ 04:



శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లాలో 2026 సంవత్సరానికి సంబంధించి జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నవంబర్ 5 న పోలింగ్ రోజు శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సంబంధిత ప్రైవేటు మరియు ప్రభుత్వ పరిశ్రమల యాజమాన్యాల వారు... వారి పరిశ్రమలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

39వ డివిజన్లో సాకే చంద్ర శేఖర్ ఘన విజయం

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :



అనంతపురంలోని మున్సిపల్ కార్పొరేషన్ నందు 39వ డివిజన్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాకే చంద్రశేఖర్ 719 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర మాట్లాడుతూ 39వ డివిజన్లో నన్ను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతపురం జిజిహెచ్ లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుల పర్యటన..

-రాప్తాడు ఘటనలో గాయపడ్డ అమ్మాయి ఆరోగ్యం ప్రమాదకర పరిస్థితి నుంచి మెరుగుపడింది..

-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (APSCPCR) చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు, సభ్యులు చల్లా మధుసూదనరావు..

అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, నవంబర్ 04 :



– అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రాప్తాడు ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాలికను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు, సభ్యులు చల్లా మధుసూదనరావు, తదితరులు పరామర్శించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడారు. – ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ మొన్న 31వ తారీఖున అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన దురదృష్టకర సంఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వానికి గానీ, జిల్లా యంత్రాంగానికి గానీ అపాపకి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, అలాగే నిందితుడు ఎవరైతే ఉన్నారో, ఆ నిందితుడికి సరైన శిక్ష పడేలా చూడాలని మా కమిషన్ కోరడం జరిగిందన్నారు. ఈరోజు తాను, కమీషన్ సభ్యులు కలిసి ఈ సంఘటన మీద ఎటువంటి డెవలప్‌మెంట్ జరిగింది అన్న విషయాన్ని స్వయంగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈరోజు ఉదయం బెంగళూరులో ఉన్న బాధితురాలు ఎవరైతే ఉన్నారో ఆ అమ్మాయిని మణిపాల్ హాస్పిటల్‌లో పలకరించడం, ఆ తర్వాత ఎక్కడైతే సంఘటన జరిగిందో ఆ స్కూల్ ని అక్కడ వరిసరాలని పరిశీలించడం, తన స్నేహితురాలిపై దాడి జరుగుతున్న సందర్భంలో మధ్యలో దాన్ని ఆపటం కోసం ప్రయత్నం చేసి ఈరోజు హాస్పిటల్‌లో ఉన్న అమ్మాయి ఆరోగ్యం ఎలా ఉంది అని తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో జిల్లా యంత్రాంగం ఈ దురదృష్టకర సంఘటన జరిగిన వెంటనే అనంతపురంలో ఉన్న మన ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకురావడం, ఇక్కడ వైద్యులు కూడా ఆ పాపకి ప్రాథమిక చికిత్స సజావుగా, సమర్థవంతంగా చేయటం, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇన్వాల్వ్ అయ్యి వెంటనే మెరుగైన చికిత్స కోసం బెంగళూరు మణిపాల్ హాస్పిటల్‌కి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సంఘటన మీద ఆ అమ్మాయికి మెరుగైన చికిత్స కోసం ఎంత నిధులు అయినప్పటికీ ఖర్చు చేద్దామని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం జరిగిందన్నారు. ఈరోజు ఆ పాపతో మాట్లాడిన సందర్భంలో అక్కడ హాస్పిటల్ యొక్క డాక్టర్లు కూడా ప్రమాదకర పరిస్థితి నుంచి అమ్మాయి యొక్క ఆరోగ్యం మెరుగుపడిందని మాకు కమిషన్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే ఆ అమ్మాయికి ప్లాస్టిక్ సర్జరీ గానీ, ఇవన్నీ విషయాలు కూడా ప్రభుత్వం చేయమని మాకు చెప్పింది, ఆ విధంగా మేము చేస్తామని డాక్టర్లు కూడా ఈరోజు మా కమిషన్‌కి మాట ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఇక్కడ జిజిహెచ్ లో కూడా గాయపడ్డ పాపకి డాక్టర్లు సమర్థవంతంగా మళ్ళీ తిరిగి యథాస్థితి రావడం కోసం ప్రయత్నం చేయటం జరిగిందని, అదేవిధంగా పోలీసు యంత్రాంగంతో కూడా మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఎవరైతే నిందితుడు ఉన్నాడో ఆ నిందితుడికి చట్టపరంగా ఏ సెక్షన్స్ పెట్టాలో అతనికి శిక్ష పడే విధంగా వెంటనే జాప్యం జరగకుండా చట్టపరంగా అతన్ని శిక్షించే విధంగా మీరు ఎటువంటి సెక్షన్స్ పెట్టారు అని వాళ్ళని అడిగి తెలుసుకున్నామన్నారు. ఇక్కడున్న అమ్మాయితో మాట్లాడి జరిగిన సంఘటన మీద ఆ అమ్మాయి చెప్పిన దాన్ని బట్టి కొన్ని సెక్షన్స్ పెట్టాం, అలాగే ఎవరైతే బాధితురాలు ఉన్నారో ఆ అమ్మాయి కొద్దిగా ఆరోగ్యం కుదుట పడిన తర్వాత ఆ అమ్మాయితో కూడా మాట్లాడి ఇంకా సెక్షన్స్ ఇంక్లూడ్ చేస్తామని పోలీసు యంత్రాంగం కూడా మా కమిషన్ దృష్టికి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. – ఈ విధంగా ఏదైతే బాలల హక్కులు ఉన్నాయో ఈ హక్కుల్లో ప్రధానమైనది రక్షణ, అలాగే వాళ్ళకి జీవించే హక్కు, విద్యా హక్కుకి ఎటువంటి భంగం కలగకుండా మా కమిషన్ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో గానీ అలాగే పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో గానీ ఎప్పటికప్పుడు వాళ్ళతో టచ్ లో ఉండి మేము కూడా సూచనలు ఇస్తూ, సలహాలు ఇస్తూ నిందితుడికి శిక్ష పడే విధంగా, ఎవరైతే బాధితురాలు ఉన్నారో వాళ్ళ ఆరోగ్యం యథావిధిగా మళ్లీ ఆరోగ్యవంతంగా జీవించడానికి ఎంతైతే అవసరం ఉంటుందో ఆ అమౌంట్ ప్రభావాన్ని ప్రభుత్వం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం మేము కమిషన్ తరపున కోరడం జరుగుతాదన్నారు. బాధితుల పిల్లల యొక్క భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని కూడా మేము ఆ పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి కొంత నిధిని కూడా ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి సిఫార్సులు చేయటం జరుగుతుందన్నారు. అలాగే తాము ఆ స్కూల్ పరిశీలించిన సందర్భంలో అక్కడ ప్రహరీ గోడ గానీ, సిసి కెమెరాలు ఉన్నప్పటికీ కూడా ఇటువంటి దురదృష్టకర సంఘటన జరిగిందన్నారు. అందువల్ల రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఏ స్కూల్ లో అయినప్పటికీ తగిన విధంగా రక్షణ చర్యలు ఉండే విధంగా, ఎవరు బయట నుంచి వచ్చిన వాళ్ళు వెంటనే ఆ క్లాస్ రూమ్ లోకి చొరబడి ఇటువంటి అగయిత్యాలకు గురి కాకుండా ఉండే విధంగా ప్రభుత్వానికి మా కమిషన్ ఈ సంఘటన ఆధారంగా ఇక్కడ లోపాలను సవరించే ప్రయత్నం రాష్ట్రవ్యాప్తంగా చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు. – ఈ విధంగా ఈ సంఘటన విషయంలో మళ్లీ ఇటువంటివి పునరావృతం కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలల హక్కులు రక్షించబడే విధంగా బాలల స్నేహపూర్వకంగా రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే విధంగా మా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించడం చేస్తామన్నారు. – రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు కూడా స్వయంగా రంగంలో దిగి ఆ అమ్మాయి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ఆ అమ్మాయికి మెరుగైన వైద్యం చేయించినందుకు బాలల హక్కుల కమిషన్ తరపున కూడా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, ఉపముఖ్యమంత్రి గారికి, మంత్రికి అందరికీ మా కమిషన్ కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉందన్నారు.అదే విధంగా ఇక్కడ ఎవరైతే వెంటనే మెరుగైన చికిత్స అందించిన అనంతపూర్ జిల్లా వైద్యులకు గానీ, అక్కడ మణిపాల్ హాస్పిటల్‌లో ఉన్న వైద్యులకు గానీ అలాగే వాళ్ళకి కూడా మా కమిషన్ అభినందనలు తెలియజేస్తూ ఉందన్నారు. పోలీసు వాళ్లతో కూడా ఎప్పటికప్పుడు ఆ నిందితుడిని శిక్ష పడే విధంగా మళ్లీ ఇటువంటి చర్యలకి ఎవరైనా రాష్ట్రంలో ప్రయత్నం చేస్తే తగిన శిక్ష పడుతుందనే భయాన్ని నిందితులలో కలిగే విధంగా ఈ సంఘటన విషయంలో మేము అటువంటి చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరడం జరుగుతుందన్నారు. – ఈ కార్యక్రమంలో డిఎస్పీ కరుణాకర్ రావు, శ్రీ సత్యసాయి సిడబ్ల్యుసి చైర్ వర్సన్ నాగసుధా, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.మల్లీశ్వరి, డిప్యూటీ ఆర్ఎంఓ డా.కరుణ, సిఎస్ ఆర్ఎంఓ డా.సుధారాణి, ఆర్థోపెడిషన్ డా.గౌస్, డిసిపిఓ మంజునాథ్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కృష్ణమాచారి, డిసిపియు యూనిట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర ఆహార విధానాలపై అవగాహన



- సేంద్రియ, చిరుధాన్యాల ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాల కార్యక్రమం

-శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, నవంబర్ 04:



కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (గ్రాజుక్రా), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (DRDA) సహకారం అందించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యం, లింగ సమానత్వం తదితర అంశాలపై అవగాహన పెంపొందించడంతో పాటు న్యూట్రి గార్డెన్స్, న్యూట్రి ఎంటర్‌ప్రైజెస్, గానుగ నూనెల తయారీ కేంద్రాలు, సర్కులర్ ఎకానమీ యూనిట్లు, బయో రిసోర్స్ ఆధారిత కార్యక్రమాల ద్వారా సుస్థిర జీవన విధానాలను ప్రోత్సహిస్తున్నారు. ఏడు రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నవంబర్ 4వ తేదీన "సుస్థిర ఆహార విధానాలను అవలంబిద్దాం" (ూఎశీజూ ూూబఝ్ఝుఅఝ్ఝుఎశ్రీవ ఖీశీశీఎ) అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 10 నుంచి 12 రకాల సేంద్రియ ఆహార ఉత్పత్తులు, పౌష్టికాహార పదార్థాలు, చిరుధాన్యాల ఆధారిత ఆహార ఉత్పత్తులు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ ఉత్పత్తులు, సేంద్రియ గానుగ నూనెలు, ఫుడ్ బాస్కెట్లు తదితర ఉత్పత్తులను ప్రదర్శించి, వాటి వినియోగం, ఆరోగ్య ప్రయోజనాలు మరియు పర్యావరణానికి కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయా ఉత్పత్తుల విక్రయాలను కూడా నిర్వహించారు. ప్రజలు సేంద్రియ ఆహార పదార్థాలు, చిరుధాన్యాలను తమ రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే సుస్థిర జీవన విధానాలను పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శశికళ, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నరసయ్య, స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు, సంబంధిత అధికారులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.





రేపటి పరిషత్ పోలింగ్‌పై ఉత్కంఠ.. నేడు తుది నిర్ణయం

-భారీ వర్షాల కారణంగా పరిషత్ ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత

-పోలింగ్ వాయిదా వేయాలని ఈసీని కోరిన కొందరు కలెక్టర్లు

-నేడు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్న ఎన్నికల సంఘం

-అభిప్రాయ సేకరణ తర్వాత పోలింగ్‌పై తుది నిర్ణయం

-రేపు జరగాల్సిన పోలింగ్‌పై కొనసాగుతున్న ఉత్కంఠ

కదిలించే వార్త, నవంబర్ 04:



ఆంధ్రప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గురువారం జరగాల్సిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌పై అనిశ్చితి నెలకొంది. పోలింగ్‌ను వాయిదా వేయాలా? లేక యథావిధిగా నిర్వహించాలా? అనే అంశంపై రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఈరోజు కీలక నిర్ణయం తీసుకోనుంది. 'మురసు' తుపాను ప్రభావంతో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, బాపట్ల సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా మంగళవారం జరిగిన పురపాలక ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అంతరాయం కలిగింది. కౌంటింగ్ కేంద్రాలకు సిబ్బంది సకాలంలో చేరుకోలేకపోవడంతో లెక్కింపు ఆలస్యమైంది. ఇదే పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, కొన్ని జిల్లాల కలెక్టర్లు గురువారం నాటి పరిషత్ పోలింగ్‌ను వాయిదా వేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ఈరోజు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. క్షేత్రస్థాయిలో వర్షాల ప్రభావం, పోలింగ్ నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులపై ఆయన అభిప్రాయాలు సేకరిస్తారు. మెజారిటీ కలెక్టర్ల నివేదిక ఆధారంగా పోలింగ్‌పై ఎస్ఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, మంగళవారం రాత్రి 10:30 గంటల తర్వాత కొన్ని ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, బుధవారం ఉదయానికి పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అయినప్పటికీ, వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని ఎస్ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. దీంతో రేపటి పోలింగ్ భవితవ్యంపై నెలకొన్న ఉత్కంఠకు ఈరోజు సాయంత్రానికి తెరపడనుంది.

నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి పార్టీల కార్పొరేటర్లు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు















అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నగరపాలక సంస్థ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి పార్టీల కార్పొరేటర్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.



నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు




విజయానికి కేరాఫ్ రాయల్ మధు, నగరపాలిక ఎన్నికల్లో హ్యాట్రిక్

-విజయాల పై ఎక్కుపెట్టిన బాణం గురి తప్పని వైనం
-నగరంలో ఏ స్థానం నుంచి విజయం తమదే అంటున్న రాయల్ ఫ్యామిలీ
-గెలిపించిన ప్రజలకు రుణం తీర్చుకుంటాం

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం నగర పాలక సంస్థ కు జరిగిన ఎన్నికలలో కార్పొరేటర్ గా విజయం సాధించడం ద్వారా రాయల్ గా హ్యాట్రిక్ కొట్టారు. ఏ స్థానం నుంచి పోటీ చేసినా విజయం తమదేనని నిరూపించారు నలుబోలు మధు రాయల్... గతంలో ఆయన పోటీచేసి విజయం సాధించారు. ఆయన సతీమణి నలుబోలు శ్రీలక్ష్మి వరుస విజయాలు సాధించారు... పార్టీ ఏదైనా... కాకపోతే ఇండిపెండెంట్ గా అయినా గెలిచి సత్తా చాటుకున్నారు.. ఎన్నికలలో ఓటమి ఎరుగని కుటుంబంగా రికార్డు సృష్టించారు. అనంతపురం నగరంలో ఒకే కుటుంబం నుంచి పలు దఫాలు కౌన్సిలర్, కార్పొరేటర్ గా వరుసగా విజయాలు నమోదు చేసుకున్నది లేదు. ఆ రికార్డు నలుబోలు ఫ్యామిలీకి దక్కింది.. తాజాగా అనంతపురం నగర మున్సిపల్ కార్పొరేషన్ కు మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నలుబోలు శ్రీలక్ష్మి విజయం తొలి ఫలితం గా వెలువడింది. ఆమె 50 అవార్డు నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆమె పై సిపిఐ అభ్యర్థి పోటీ చేసి ఓడిపోయారు. 291 ఓట్ల మెజారిటీతో నలుబోలు శ్రీ లక్ష్మీ ఘన విజయం సాధించారు. వాస్తవానికి నలుబోలు శ్రీ లక్ష్మి పోటీ చేసిన డివిజన్ ఆనకు కొత్త ప్రాంతం.. 50వ డివిజన్ నుంచి పోటీ చేశారు. అయితే నలుబోలు మధు రాయల్ అంటేనే పట్టణంలో ఒక బ్రాండ్ నేమ్ గా ఉంది. కొత్త ప్రాంతం అయినప్పటికీ విస్తృతంగా డివిజన్ లో శ్రీ లక్ష్మీ భర్త మధు రాయల్ పర్యటించారు. ప్రతి గడప తొక్కి ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. మరోవైపు గెలుపు కోసం వ్యూహాలు కూడా రచించారు. ప్రజల అభిమానం ఎలా చూరగొనాలో మధురాయల్ కు వెన్నతో పెట్టిన విద్య.. నిరంతరం ప్రజలతో మమేకమవుతూనే ఉంటారు. తమను ఆదరించి గెలిపించిన 50వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. నలుబోలు శ్రీ లక్ష్మీ విజయం ప్రజా విజయంగా ఆయన అభివర్ణించారు.



ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి ఈడీ కస్టడీ

-ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని రెండు రోజులు విచారించనున్న అధికారులు
-ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి ఈశ్వర్ అత్యంత సన్నిహితుడు
-ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయంపై ఈడీ ఆరా
-ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని రెండు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి -అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు.

కదిలించే వార్త, నవంబర్ 04:

ప్రస్తుతం విజయవాడ జైలులో ఉన్న ఈశ్వర్ రెడ్డిని ఈడీ అధికారులు పీటీ వారెంట్‌పై నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోరగా, న్యాయస్థానం రెండు రోజులకు అనుమతించింది. అంతకుముందు ఈశ్వర్‌కు ఈ నెల 16వ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కెసిరెడ్డికి ఈశ్వర్ అత్యంత సన్నిహితుడని ఈడీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఈ కుంభకోణంలో ఈశ్వర్ పాత్ర, జరిగిన ఆర్థిక లావాదేవీలు, తెరవెనుక ఉన్న ఇతర కీలక వ్యక్తుల ప్రమేయంపై ఈడీ అధికారులు లోతుగా ఆరా తీయనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.



శ్రీలంకలో నిలిచిపోయిన మిర్చి కంటైనర్లు.. పీయూష్ గోయల్‌కు చంద్రబాబు లేఖ

-కొలంబో పోర్టులో నిలిచిపోయిన 150కి పైగా మిర్చి కంటైనర్లు
-తేమ శాతం ఎక్కువగా ఉందంటూ పలు దేశాల అభ్యంతరం
-రూ.60 కోట్ల విలువైన సరుకు ఆగిపోవడంతో రైతులకు, ఎగుమతిదారులకు నష్టం
-కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు లేఖ రాసిన సీఎం చంద్రబాబు
-సంబంధిత దేశాలతో చర్చించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి

కదిలించే వార్త, నవంబర్ 04:

మిర్చి రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. శ్రీలంకలోని కొలంబో పోర్టులో నిలిచిపోయిన మిర్చి కంటైనర్ల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు బుధవారం ఆయన లేఖ రాశారు. తక్షణమే జోక్యం చేసుకుని ఈ సంక్షోభానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. చైనా, బంగ్లాదేశ్, ఇండోనేసియా, థాయ్‌లాండ్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి కావాల్సిన 150కి పైగా మిర్చి కంటైనర్లు కొలంబో పోర్టులో చిక్కుకుపోయాయని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. ఈ కంటైనర్లలోని మిర్చిలో తేమ శాతం నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువగా ఉందని చెబుతూ, ఆయా దేశాలు వాటిని స్వీకరించేందుకు నిరాకరిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల సుమారు రూ.60 కోట్ల విలువైన సరుకు ఎక్కడికీ కదలకుండా పోర్టులోనే నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కంటైనర్ల నిలిపివేత కారణంగా.. మిర్చి పండించిన రైతులు, ఎగుమతిదారులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వారిని గట్టెక్కించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. సంబంధిత దేశాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, ఈ కన్సైన్‌మెంట్లను స్వీకరించేలా ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి, రైతులకు, ఎగుమతిదారులకు ఊరట కల్పించాలని లేఖలో కోరారు. ఈ వ్యవహారంపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది.




ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ

ఎన్నికలకు సర్వం సిద్ధం: ఎస్ఈసీ పునేఠా

-ఏపీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రేపే
-ఎన్నికలపై ఎస్ఈసీ సమీక్ష.. కీలక ఆదేశాలు
-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

కదిలించే వార్త, నవంబర్ 04:



ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పోలింగ్‌కు పెద్దగా ఇబ్బందులు ఉండబోవని ఆయన తెలిపారు. బుధవారం విజయవాడలో జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల జరపాలని, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఓటర్లకు, సిబ్బందికి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, పోలింగ్ విధుల్లో 2.52 లక్షల మంది, కౌంటింగ్‌లో 52 వేల మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రఫీకి అనుమతిస్తామని, ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా యూప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2.61 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఎన్నికల బందోబస్తుపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఒకే దశలో పోలింగ్ జరుగుతున్నందున రద్దీని నియంత్రించేందుకు తగినంత బలగాలను మోహరించామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 582 జెడ్పీటీసీ స్థానాలు, 7,767 ఎంపీటీసీ స్థానాలకు గాను ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 77 జెడ్పీటీసీ స్థానాలు, 2,051 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో, మిగిలిన స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల బరిలో 2,169 మంది జెడ్పీటీసీ అభ్యర్థులు, 18,843 మంది ఎంపీటీసీ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.28 కోట్ల మంది పురుషులు, 1.32 కోట్ల మంది మహిళలు, 1,282 మంది ఇతరులు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఓటర్ల సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 31,460 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 8,904 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా, 7,160 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఈ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. 16,064 కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, సుమారు 6,000 కేంద్రాల్లో లాప్‌టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్, 6,507 కేంద్రాల్లో వీడియోగ్రఫీ ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా 36,684 మంది ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం సుమారు 40,679 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. సిబ్బందిని, ఎన్నికల సామగ్రిని తరలించేందుకు 4,442 భారీ వాహనాలు, 3,200 తేలికపాటి వాహనాలను వినియోగిస్తున్నారు. పోలింగ్ కోసం 1,01,618 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు కోసం 365 కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటిలో 9,062 కౌంటింగ్ టేబుళ్లను సిద్ధం చేశారు. గ్రామీణాంతాలపై పట్టు నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి.

అనంతపురం మేయర్ పీఠంపై 'రమేష్' మార్క్









-కూటమి విజయాల మధ్య వైసీపీ జెండా ఎగురవేసిన చిట్టూరి రమేష్ గౌడ్
-బీజేపీ అభ్యర్థి అజేష్ బాబుపై ఘన విజయం.. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక చర్యకు తెరలేపిన ఫలితం

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయోత్సాహం కొనసాగుతున్న వేళ అనంతపురం నగర మేయర్ ఎన్నిక మాత్రం రాష్ట్ర రాజకీయాల దృష్టిని ఆకర్షించింది. కూటమి ప్రభంజనం మధ్య వైఎస్సార్‌సీపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టూరి రమేష్ గౌడ్ విజయుకేతనం ఎగురవేస అందరి దృష్టిని తనవైపు తిపుకున్నారు. బీజేపీ అభ్యర్థి అజేష్ బాబును ఓడించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ద్వారా అనంతపురం నగర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విజయాలు సాధిస్తున్న సమయంలో అనంతపురం మేయర్ స్థానాన్ని వైసీపీ దక్కించుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

-ఆద్యం నుంచి ఉత్కంఠ.. చివరకు రమేష్ గౌడ్ విజయం!

అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక ఓట్ల లెక్కింప ప్రక్రియ ఉదయం నుంచి తీవ్ర ఉత్కంఠ మధ్య కొనసాగగింది. కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూశారు. ప్రతి రౌండ్ ఫలితం వెలువడుతున్న కొద్ది రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. తొలి రౌండ్ నుంచే చిట్టూరి రమేష్ గౌడ్ అధిక్యత కనబరచడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రెండో రౌండ్లోనూ తన అధిక్యన్ని కొనసాగించారు. మూడో రౌండ్ ముగిసే సమయానికి కూడా స్పష్టమైన అధిక్యంలో నిలవడంతో ఆయన విజయం దిశగా దూసుకెళ్తున్నట్టు రాజకీయ వర్గాల్లో అంచనాలు వ్యక్తమయ్యాయి. నాలుగో రౌండ్ కౌంటింగ్ అనంతరం విజయం ఖరారు కావడంతో వైసీపీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి.

-ఆద్యం నుంచి ఉత్కంఠ.. చివరకు రమేష్ గౌడ్ విజయం!

మేయర్ ఎన్నికలో విజయం ఖరాైన అనంతరం వైసీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహలు వెల్లివిరిశాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు రమేష్ గౌడ్ను అభినందనలు తెలియజేశారు. ఇదిలా ఉండగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫోన్ ద్వారా రమేష్ గౌడ్ను అభినందించడం ఈ విజయానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయాల మధ్య అనంతపురంలో వైసీపీ అభ్యర్థి గెలుపొందడం పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్నిచ్చింది.

-కూటమి కార్పొరేటర్లు.. వైసీపీ మేయర్

మొత్తం 62 డివిజనకు జరిగిన కార్పొరేటర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు మెజారిటీ స్థానాలను గెలుచుకోగా, మేయర్ ఎన్నికలో మాత్రం వైసీపీ అభ్యర్థి చిట్టూరి రమేష్ గౌడ్ విజయం సాధించారు. ఒకవైపు కార్పొరేటర్ స్థానాల్లో కూటమి ఆధిపత్యం కనిపిస్తుండగా, మరోవైపు మేయర్ పీఠాన్ని వైసీపీ దక్కించుకోవడం రాజకీయ విశేవకుల్లో ఆసక్తిని రేకెత్తిందే. ఒకే నగరంలో ఓటర్లు వేర్వేరు స్థానాలకు భిన్నమైన తీర్పు ఇవ్వడం ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలిచింది.

-కూటమి హవాలో వైసీపీకి కొండంత ఊరట!

రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సివల్ ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయాలు సాధిస్తున్న నెల్లబంలో అనంతపురం మేయర్ స్థానం వైసీసీకి కీలక విజయంగా మారింది. ముఖ్యంగా బీజేపీ తరపున బరిలో నిలిచిన అజేష్ బాబు వంటి ప్రధాన అభ్యర్థిని ఓడించి రమేష్ గౌడ్ విజయం సాధించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. రాష్ట్రస్థాయిలో ప్రతికూల రాజకీయ వాతావరణం ఉందనే అంచనాల మధ్య స్థానికంగా ప్రజల మద్దతును కూడగట్టుకుని మేయర్ పీఠాన్ని సాధించడం వైసీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

-కూటమి హవాలో వైసీపీకి కొండంత ఊరట!

నగరంలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల అభివృద్ధి, వీధి దీపాలు, ట్రాఫిక్ సమస్యలు వంటి అనేక అంశాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కార్పొరేటర్ స్థానాల్లో కూటమికి ఆధిక్యం ఉండటంతో పాలనాపరమైన సమస్యయు కూడా కీలకం కానుంది. మొత్తానికి.. అనంతపురం నగర పాలక సంస్థ ూచీూచీూఖ్ఖ= వీఖచీ×జఖ్ఖూూ జూఁూఁ=ూ×ూచీ. రాష్ట్రవ్యాప్తంగా కూటమి విజయాల హోరులో అనంతపురం మేయర్ ఎన్నిక ప్రత్యేకంగా నిలిచింది. కార్పొరేటర్ స్థానాల్లో కూటమి ఆధిపత్యం, మేయర్ పీఠంపై వైసీపీ విజయం.. ఈ రెండు పరిణామాలు నగర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. చిట్టూరి రమేష్ గౌడ్ విజయం అనంతపురం " రాజకీయ చరిత్రలో ప్రత్యేక ఘట్టంగా నిలవగా, ఇక మేయర్గా ఆయన అందించే పాలనుపైనే నగర ప్రజల దృష్టి నెలకొంది.

ఇది అనంత ప్రజల విజయం

-అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయంపై జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందన
-ఎన్నికల్లో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- గెలుపొందిన మేయర్, కార్పొరేటర్లకు అభినందనలు
-దోపిడీదారులు, కబ్జాకోరుల నుంచి నగరాన్ని కాపాడుతాం
-ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ : రమేష్‌గౌడ్
-ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర అభివృద్ధికి సహకరించాలి

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. ఈ విజయాన్ని అనంతపురం ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా గెలుపొందిన రమేష్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు విజయాన్ని సమకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు. ఇది ప్రజా విజయం. ఈ గెలుపు వెనుక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు, మేధావులు అందరూ ఉన్నారు. వాళ్లందరికీ ధన్యవాదాలు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల మీద అధికార పార్టీ వాళ్లు అనేక కుట్రలు చేశారు. ప్రలోభాలకు ప్రయత్నించారు. అవన్నీ తట్టుకుని అదరకుండా..బెదరకుండా పార్టీ శ్రేణులు ముందుకు సాగారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా వని చేశారు. అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా" అని తెలిపారు.

-కాపలాదారులుగా ఉంటాం

కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో ప్రశాంతత కరువైందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో అనేక భూదందాలు, దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. అధికార పార్టీ నేతల అవినీతి పెరిగిపోయిందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఈ నగరాన్ని ప్రశాంతంగా ఉంచుతాం.. అవినీతి వరులు, దౌర్జన్యకారుల నుంచి కాపాడుతాం అని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. తమను నమ్మి గెలిపించిన ప్రజలకు కావలాదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా మేయర్, కార్పొరేటర్లు పని చేస్తారని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

-గెలిచిన అనంతపురం ఆత్మగౌరవం

అనంతపురం ఆత్మగౌరవానికి, ఢిల్లీ అహంకారానికి మధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు అనంతపురం ఆత్మగౌరవాన్ని గెలిపించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిష్పక్షపాతంగా జరిపించారని.. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. నామినేషన్ల నుంచి ప్రచారం, పోలింగ్ వరకు జరిగిన ప్రతి ఘటననూ ప్రజలు నిశితంగా గమనించారని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్య వద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం ఫలితాలే వచ్చేవని అన్నారు. తాడిపత్రి వంటి ప్రాంతంలో కౌన్సిలర్ అభ్యర్థులతో విత్ డ్రాలు చేయించినా.. ఏజెంట్లను కట్టడి చేసినా వైసీపీ సానుకూల ఓట్లను సాధించినట్టు చెప్పారు. మొత్తం 59 వేల ఓట్లు పోల్ అయితే తాము ప్రచారం చేయకపోయినా 16400 ఓట్లు పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ సజావుగా ఎన్నిక జరిగి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదని తెలిపారు. కూటమి పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని తెలిపారు.



అనంతపురం నగరంలో మేయర్‌తో పాటు గెలిచిన అన్ని పార్టీల కార్పొరేటర్లు కలిసికట్టుగా పని చేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

-ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోండి

జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. అధికార పార్టీ గూండాలు దాడులు చేస్తారని భయపడొద్దని అన్నారు. మీకు నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు. జిల్లా అంతా ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ బూత్‌ల వద్ద అలజడులు లేకుండా చూడాలని కోరారు.

-ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అభివృద్ధికి సహకరించండి

అనంతపురం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మేయర్‌గా గెలిచిన రమేష్‌గౌడ్ కోరారు. అనంతపురం కార్పొరేషన్ ఏర్పడినవ్పటి నుంచి జరిగిన ఎన్నికలకు, ఈ ఎన్నికకు తేడా ఉందన్నారు. " ఈ ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అన్ని విధాలుగా ముందుండి నడిపించిన అనంత కుటుంబానికి, మరీ ముఖ్యంగా వైసీపీ కుటుంబ సభ్యులకు, ఈ అనంతపురం ప్రజలకు, అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు. 15 రోజులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయో తెలుసు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు భయభ్రాంతులకు గురి చేశారు. అందుకే పోలింగ్ శాతం తగ్గింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరిగి ఉంటే 80 శాతం పోలింగ్ జరిగేది. పోలింగ్ రోజు గూండాలు, రౌడీలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులంతా కలిసికట్టుగా ఉండి ప్రజలకు మంచి చేద్దాం. అనంతపురం నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్దాం. ఇప్పటి వరకు మాపై కుట్రలు, కుతంత్రాలు చేశారు. అయినా వైసీపీ నిలబడింది. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి. లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద స్థాయిలో ప్రజలే గుణపాఠం చెబుతారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అవినీతికి తావివ్వం. పోలింగ్ రోజు వైసీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెలగించి అడ్డుకుని నిలిచారు. అందరూ ధన్యవాదాలు" అని రమేష్‌గౌడ్ తెలిపారు.

బిజినెస్

ఇండిగో భారీ ప్లాన్.. 100 కొత్త విమానాలకు ఆర్డర్!

- బ్రెజిల్ సంస్థ ఎంబ్రాయర్‌తో ఇండిగో కీలక చర్చలు
- 100 రీజనల్ జెట్‌లను కొనుగోలు చేయాలని ప్రతిపాదన
- మరో 50 విమానాల కొనుగోలుకు కూడా ఆప్షన్
- చిన్న నగరాలకు సర్వీసులు విస్తరించడమే ప్రధాన లక్ష్యం
- ఒప్పందం ఖరారైతే 2030 నుంచి విమానాల డెలివరీ

దేశీయ విమానయాన రంగంలో అగ్రగామిగా ఉన్న ఇండిగో (ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్) తన సేవలను మరింత విస్తరించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. చిన్న నగరాలకు విమాన కనెక్టివిటీని పెంచే లక్ష్యంతో, బ్రెజిల్‌కు చెందిన ప్రముఖ విమానాల తయారీ సంస్థ ఎంబ్రాయర్‌తో సుమారు 100 రీజనల్ జెట్‌ల కొనుగోలు కోసం ప్రాథమిక దశ చర్చలు ప్రారంభించింది. అంతేకాకుండా, భవిష్యత్తులో మరో 50 విమానాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఒక ఆప్షన్‌ను కూడా ఈ ఒప్పందంలో చేర్చాలని భావిస్తోంది.ం విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఏ మోడల్ విమానాలను కొనుగోలు చేయాలనే దానిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. చర్చలు ఫలించి, ఒప్పందం ఖరారైతే, విమానాల డెలివరీలు 2030 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 100 విమానాల ఆర్డర్ విలువ జాబితా ధరల ప్రకారం కొన్ని బిలియన్ డాలర్లు ఉండొచ్చని అంచనా. అయితే, సాధారణంగా ఇలాంటి భారీ ఒప్పందాలలో విమానయాన సంస్థలకు గణనీయమైన డిస్కౌంట్లు లభిస్తాయి. ఈ వార్తలపై స్పందించేందుకు ఇండిగో, ఎంబ్రాయర్ సంస్థల ప్రతినిధులు నిరాకరించారు. ప్రస్తుతం ఇండిగో తన ప్రధాన మార్గాల్లో ఎయిర్‌బస్ నారోబాడీ విమానాలను, ప్రాంతీయ మార్గాల్లో ఏటీఆర్ టర్బోప్రాప్ విమానాలను నడుపుతోంది. ఎంబ్రాయర్ నుంచి కొనుగోలు చేయబోయే రీజనల్ జెట్‌లు.. చిన్న నగరాలకు సర్వీసులు నడపడానికి, కొన్ని మార్గాల్లో సామర్థ్యాన్ని పెంచడానికి ఉపయోగపడతాయి. ఇది ఇండిగో నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, భారత విమానయాన మార్కెట్‌పై ఎంబ్రాయర్ సంస్థ చాలాకాలంగా దృష్టి సారించింది. ఈ ఏడాది ప్రారంభంలో, గౌతమ్ అదానీకి చెందిన అదానీ డిఫెన్స్ ఁ ఏరోస్పేస్‌తో కలిసి భారత్‌లో ఇ-175 జెట్‌ల అసెంబ్లీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒకవేళ ఇండిగోతో ఈ డీల్ కార్యరూపం దాల్చితే, ఇది ఎంబ్రాయర్ చరిత్రలోనే అతిపెద్ద వాణిజ్య విమానాల ఆర్డర్లలో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.



మెర్సిడెస్ కొత్త ఈవీ 'జీఎల్ సీ ఎలక్ట్రిక్'.. మార్చి వరకు బుకింగ్స్ పూర్తి

- భారత మార్కెట్లోకి మెర్సిడెస్ బెంజ్ జీఎల్ సీ ఎలక్ట్రిక్ ఎస్ యూవీ విడుదల
- రూ. 78.50 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరతో ప్రారంభం
- లాంచ్‌కు ముందే 1000 బుకింగ్స్‌తో మార్చి 2027 వరకు సోల్డ్ అవుట్
- ఒక్కసారి చార్జ్ చేస్తే 711 కి.మీ రేంజ్ అందిస్తున్న మోడల్
- పుణే ప్లాంట్‌లో స్థానికంగా అసెంబుల్ చేస్తున్న కంపెనీ



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్, భారత మార్కెట్లో తన సరికొత్త ఎలక్ట్రిక్ ఎస్ యూవీ 'జీఎల్ సీ ఎలక్ట్రిక్'ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధరను రూ. 78.50 లక్షలుగా నిర్ణయించింది. ఈ కారుకు మార్కెట్లో ఊహించని డిమాండ్ లభిస్తోంది. అక్టోబర్‌లో బుకింగ్స్ ప్రారంభం కాగా, ఇప్పటికే 1,000కి పైగా బుకింగ్స్ నమోదయ్యాయి. దీంతో మార్చి 2027 వరకు ఈ కారు బుకింగ్స్ పూర్తయ్యాయి. బుక్ చేసుకున్న వారికి నేటి నుంచే (నవంబర్ 4) డెలివరీలు ప్రారంభమయ్యాయి. జీఎల్ సీ 400 వేరియంట్‌లో అందుబాటులోకి వచ్చిన ఈ కారులో 94 ఎఐఎచ్ బ్యాటరీ ప్యాక్ అమర్చారు. ఒక్కసారి పూర్తి ఛార్జ్ చేస్తే 711 కిలోమీటర్ల (ఐప్రా) రేంజ్ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. డీసీ ఫాస్ట్ ఛార్జర్ ద్వారా కేవలం 10 నిమిషాల్లో 300 కిలోమీటర్ల ప్రయాణానికి సరిపడా ఛార్జింగ్ చేసుకోవచ్చు. దీనిలోని డ్యూయల్-మోటార్ పవర్‌ట్రెయిన్ 482.4 ఎఫ్ఫజూ పవర్, 800 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది భారత్‌లో మెర్సిడెస్ విక్రయిస్తున్న అత్యంత చిన్న ఎలక్ట్రిక్ వాహనం కావడం విశేషం. భారత మార్కెట్ కోసం ప్రత్యేకంగా ఏఎమ్‌జీ డిజైన్ ప్యాక్‌తో ఈ కారును అందిస్తున్నారు. ఇందులో ఏఎమ్‌జీ గ్రిల్, 20-అంగుళాల ఏఎమ్‌జీ వీల్స్, అల్యూమినియం రన్నింగ్ బోర్డులు వంటివి ఉన్నాయి. ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఎంబీయూఎక్స్ హైపర్‌స్క్రీన్, డాల్బీ అట్మాస్‌తో కూడిన బర్మెస్టర్ సౌండ్ సిస్టమ్, వనోరమిక్ గ్లాస్ రూఫ్, ఫ్రంట్ సీట్ వెంటిలేషన్, మసాజ్ ఫంక్షన్, లెవెల్ 2 ఏడీఏఎస్, ఆటో-పార్క్ వంటి అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. ఇందులో 570 లీటర్ల బూట్ స్పేస్‌తో పాటు, ముందు వైపు 128 లీటర్ల ఫ్రంక్ కూడా ఉంది. పుణె సమీపంలోని కంపెనీ ప్లాంట్‌లో దీన్ని స్థానికంగా అసెంబుల్ చేస్తున్నారు. ఈ సెగ్మెంట్‌లో 2027లో రానున్న బీఎండబ్ల్యూ ఐ3 దీనికి ప్రధాన పోటీదారుగా నిలవనుంది. ఆన్-రోడ్ ధరలు నగరాన్ని బట్టి సుమారు రూ. 82.8 లక్షల నుంచి రూ. 90.7 లక్షల మధ్య ఉండవచ్చని అంచనా.

వరుసగా ఐదో రోజూ లాభాల జోరు.. 383 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

- వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభపడ్డ స్టాక్ మార్కెట్ సూచీలు
- 383.55 పాయింట్లు పెరిగి 77,301.40 వద్ద స్థిరపడ్డ సెన్సెక్స్
- 149.75 పాయింట్లు లాభపడి 23,960.60 వద్ద ముగిసిన నిఫ్టీ
- లాభపడ్డ బీఈఎల్, టైటాన్, ఇండిగో, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ షేర్లు
- లాభాలకు అడ్డుకట్ట వేసిన ఐటీ షేర్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీలు.. చివర్లో కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నాయి. దీంతో వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాలు నమోదయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 383.55 పాయింట్లు (0.50 శాతం) పెరిగి 77,301.40 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 149.75 పాయింట్లు (0.63 శాతం) లాభపడి 23,960.60 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ 24 వేల మార్కుకు చేరువైంది. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు.. కొద్దిసేవటికే ఒత్తిడికి లోనై నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 76,604.85 కనిష్ఠ స్థాయిని తాకింది. అక్కడి నుంచి కోలుకుని 77,396.04 గరిష్ఠ స్థాయికి చేరింది. నిఫ్టీ కూడా 23,696.15 కనిష్ఠ స్థాయి నుంచి పుంజుకుని 23,960.60 వద్ద ట్రేడింగ్ ముగించింది. బ్యాంకింగ్, ఆటో, మెటల్, మీడియా రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ షేర్లలో భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్) 4.56 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. టైటాన్ 4.28 శాతం, ఇండిగో 2.39 శాతం, బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, ఐటీసీ 2.32 శాతం చొప్పున పెరిగాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. మరోవైపు ఐటీ షేర్లు మార్కెట్ లాభాలకు కొంతమేర అడ్డుకట్ట వేశాయి. టీసీఎస్ 2.70 శాతం నష్టంతో సెన్సెక్స్‌లో అత్యధికంగా పడిపోయింది. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 2.23 శాతం, ఇన్ఫోసిస్ 1.65 శాతం చొప్పున నష్టపోయాయి. ఎటర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు కూడా నష్టాల్లో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మీడియా సూచీ 5.15 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. మెటల్ 2.80 శాతం, రియల్టీ 2.85 శాతం, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ 2.04 శాతం, ఎఫ్ఎంసీజీ 1.50 శాతం చొప్పున పెరిగాయి. ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఫార్మా సూచీలు కూడా లాభపడ్డాయి. అయితే నిఫ్టీ ఐటీ 1.50 శాతం క్షీణించింది. విస్తృత మార్కెట్లలోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2 శాతం, మిడ్‌క్యాప్ 100 సూచీ 1.55 శాతం పెరిగాయి. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 2.83 శాతం తగ్గి 15.28కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గాయి. డబ్ల్యూటీఐ క్రూడ్ బ్యారెల్ 95.95 డాలర్ల వద్ద, బ్రెంట్ క్రూడ్ 102.84 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

స్పోర్ట్స్

కోహ్లీ క్రీజులో ఉంటే బౌలర్లకు కష్టాలు తప్పవు.. నాకు అర్థమైంది ఇదే: డఫీ

విరాట్ కోహ్లీ ఆటలో బలహీనతలు లేవన్న కివీస్ పేసర్ డఫీ తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌పై భారత్ విజయం పుట్టినరోజుకు ఒక రోజు ముందు 51 బంతుల్లో 74 పరుగులు చేసిన కోహ్లీ అదరగొట్టిన భారత బౌలర్లు.. 185 పరుగులకే కివీస్‌ను కట్టడి ఐదు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన టీమిండియా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆటలో ఎలాంటి లోపాలు లేవని, అతడిని ఔట్ చేయడానికి తేలికైన మార్గమేదీ లేదని న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ ప్రశంసల వర్షం కురిపించాడు. ఐపీఎల్ నెట్స్‌లోనూ, తాజాగా వన్డే మ్యాచ్‌లోనూ కోహ్లీని దగ్గర నుంచి చూశానని, రెండు సందర్భాల్లోనూ తనకు ఇదే విషయం అర్థమైందని డఫీ పేర్కొన్నాడు. కోహ్లీ క్రీజులో ఉంటే బౌలర్లకు కష్టాలు తప్పవని వ్యాఖ్యానించాడు. బుధవారం ఈడెన్ పార్క్‌లో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు 5 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో) న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. తన 38వ పుట్టినరోజుకు ఒక రోజు ముందు విరాట్ కోహ్లీ కేవలం 51 బంతుల్లో 74 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వర్షం కారణంగా 32 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో 143 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం 22.4 ఓవర్లలోనే ఛేదించింది. దీంతో ఐదు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ అనంతరం డఫీ మాట్లాడుతూ.. "కోహ్లీ అద్భుతంగా ఆడాడు.



తక్కువ లక్ష్యాలను కాపాడుకోవడం ఎప్పుడూ కష్టమే. అలాంటి సమయంలో కోహ్లీ లాంటి ఆటగాడు దూకుడుగా ఆడితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. బౌన్సీను అతను ఎదుర్కొన్న తీరు అమోఘం. హుక్, పుల్ షాట్లతో పాటు స్ట్రెయిట్ డ్రైవ్‌లు కూడా అద్భుతంగా ఆడాడు. అతనొక గొప్ప ఆటగాడని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. బెంగళూరులో నెట్స్‌లో బౌలింగ్ చేసినప్పుడు కూడా అతను నన్ను ఇలాగే ఎదుర్కొన్నాడు. అతడి ఆటలో పెద్దగా లొసుగులు కనిపించవు" అని వివరించాడు. కోహ్లీకి ఉన్న అభిమానుల గురించి కూడా డఫీ స్పందించాడు. "విమానాశ్రయాల్లో, విమానాల్లో అతని చుట్టూ ఉండే అభిమానుల సందడిని మేం దగ్గర నుంచి చూశాం. అదొక విచిత్రమైన జీవితం. అంత ఒత్తిడిలోనూ అతను అభిమానులతో ఓపికగా ఉండటం, వారిని గౌరవించడం చూసి నేర్చుకోవాలి. ఆ విషయంలో కోహ్లీని ఎంతగానో ఆరాధిస్తాను" అని డఫీ చెప్పాడు.అంతకుముందు బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, భారత బౌలర్ల ధాటికి 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌట్ అయింది. అర్ష్‌దీప్ సింగ్ 4 వికెట్లు పడగొట్టగా, గుర్నూర్ బ్రార్ 3 వికెట్లు తీశాడు. అద్భుతంగా బౌలింగ్ చేసిన అన్షుల్ కంబోజ్ 10 ఓవర్లలో కేవలం 22 పరుగులిచ్చి 2 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. తమ బ్యాటర్లు రాణించలేదని, అయితే తర్వాతి మ్యాచ్‌లో పుంజుకుంటారని డఫీ ధీమా వ్యక్తం చేశాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం వెల్లింగ్‌టన్‌లో జరగనుంది.



వయసు పెరిగినా తగ్గని జోరు.. "ఇంకా 21 ఏళ్ల అమ్మాయినే అనుకుంటా" అంటున్న సింధు

ఈ ఏడాది రెండో వరల్డ్ టూర్ టైటిల్ సాధించిన భారత స్టార్ ష రియా ఓపెన్, జపాన్ మాస్టర్స్‌కు దూరం వరల్డ్ టూర్ ఫైనల్స్ కోసం విశ్రాంతి తీసుకుంటున్న సింధు డిసెంబరులో జరగనున్న వరల్డ్ టూర్ ఫైనల్స్‌పై గురి 2027 జనవరి 4 నుంచి బ్యాడ్మింటన్‌లో 3ఐ15 స్కోరింగ్ విధానం వరుసగా రెండు టోర్నీల్లో ఫైనల్ చేరి మళ్లీ పూర్వపు ఫామ్ అందుకున్న భారత స్టార్ షట్లర్ పీవీ సింధు.. ఇప్పుడు తన శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. డిసెంబరులో జరిగే బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు పూర్తి ఫిట్‌నెస్‌తో సిద్ధమయ్యేందుకు కొరియా ఓపెన్ సహా తదుపరి టోర్నీలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించింది. "నాకిప్పుడు చిన్న వయసు కాదు. 31 ఏళ్లు. అయినా ఇంకా 21 ఏళ్ల అమ్మాయినే అనుకుంటా" అంటూ తన ఉత్సాహాన్ని చాటుకుంది. ఇటీవల జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌లో సింధు మహిళల సింగిల్స్ టైటిల్ గెలుచుకుంది. ఈ ఏడాది ఆమె ఖాతాలో చేరిన రెండో బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్ ఇది. అంతకుముందు జులైలో జపాన్ ఓపెన్ సూపర్ 750లో విజేతగా నిలిచింది. 2024 డిసెంబరు తర్వాత ఆమె గెలిచిన తొలి వ్యక్తిగత టైటిల్ కూడా అదే. మొత్తంగా సింధు ఇప్పటివరకు ఏడు వరల్డ్ టూర్ టైటిళ్లు సాధించింది. ఈ సీజన్‌లో పారిస్‌లో జరిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ ఫైనల్ చేరిన ఆమె.. ప్రపంచ నంబర్‌వన్, పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ అన్ సెయంగ్ చేతిలో ఓడింది. సుదీర్ఘ పర్యటన తర్వాత శరీరానికి విశ్రాంతి అవసరమని భావించి కొరియా ఓపెన్, జపాన్ మాస్టర్స్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సింధు తెలిపింది. తొలుత అన్ని టోర్నీలు ఆడాలనుకున్నా, చివరకు శరీరం మాట వినాలని భావించినట్లు చెప్పింది. వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు ముందు విశ్రాంతి తీసుకొని మరింత బలంగా కోర్టులోకి రావడమే తన లక్ష్యమని పేర్కొంది. 2027 జనవరి 4 నుంచి అమల్లోకి రానున్న 3ఐ15 పాయింట్ల స్కోరింగ్ విధానంపైనా సింధు స్పందించింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 21 పాయింట్ల విధానంతో పోలిస్తే కొత్త పద్ధతిలో ఆటగాళ్లు ఆరంభం నుంచే అప్రమత్తంగా ఉండాలని చెప్పింది. తొలి ఐదు, ఆరు పాయింట్లు కోల్పోతే ఆటలో సగం సమయం ముగిసినట్లేనని వివరించింది. ప్రత్యర్థికి సులభంగా పాయింట్లు ఇచ్చే అవకాశం ఉండదని, ప్రతి క్షణం చురుగ్గా ఆడాల్సి ఉంటుందని అభిప్రాయపడింది.

రోహిత్ భాయ్ చేసిన ఆ రనౌటే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్: గిల్

తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై 5 వికెట్ల తేడాతో భారత్ విజయం యువ బౌలర్లు అన్షుల్ కంబోజ్, గుర్నూర్ బ్రార్ అద్భుతంగా రాణించారని ప్రశంస లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ మా పనిని సులభం చేసిందన్న కెప్టెన్ స్థిరత్వంతో ఇదే ప్రదర్శన కొనసాగించడమే లక్ష్యమని స్పష్టం న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ ను భారత జట్టు విజయంతో ప్రారంభించింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ వద్ధతి ప్రకారం) కివీస్‌పై ఘన విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విజయం అనంతరం మాట్లాడుతూ జట్టు ప్రదర్శనపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్యంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ చేసిన ఒకే ఒక్క రనౌట్, మ్యాచ్ గతిని పూర్తిగా మార్చేసిందని ప్రశంసించాడు. మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ, "మా బౌలింగ్, ఫీల్డింగ్ ఈరోజు చాలా అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రోహిత్ భాయ్ చేసిన రనౌట్ ఆటలో పరిస్థితిని మా వైపు తిప్పింది. అదే మ్యాచ్‌కు కీలక మలుపు అని నేను భావిస్తున్నాను. మిచెల్, ఫిలిప్స్ మధ్య భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్న దశలో ఆ వికెట్ పడటం మాకు ఎంతో కలిసొచ్చింది. వారు గతంలో భారత్‌లో కూడా అద్భుతంగా ఆడారు. వారిద్దరినీ విడదీయడం కీలకం అయింది. ఓవరాల్‌గా ఇది ఒక గొప్ప జట్టు ప్రదర్శన" అని వివరించాడు. యువ బౌలర్ల ప్రదర్శనపై గిల్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించాడు. "ఇక్కడి వరిస్థితులకు అన్షుల్ కంబోజ్ లాంటి బౌలర్ కరెక్ట్‌గా సరిపోతాడు. అతను ఎప్పుడూ చురుగ్గా ఉంటూ బంతిని సీమ్ చేయడానికి ప్రయత్నిస్తాడు. పాత బంతితోనూ అతను చాలా ప్రభావవంతంగా ఉంటాడు. మరోవైపు, వికెట్ నుంచి పెద్దగా సహకారం అందని సమయంలో గుర్నూర్ బ్రార్ తన పేస్, అదనపు బౌన్స్‌తో ప్రభావం చూపగలడు. ఇవాళ వారిద్దరూ బౌలింగ్ చేసిన తీరు చూడటానికి అద్భుతంగా అనిపించింది" అని అన్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలగడం, లక్ష్యాన్ని కుదించడం వంటి అంశాలపై స్పందిస్తూ, "ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకున్న తర్వాత వర్షం వడి ఆట ఆగితే తిరిగి ఏకాగ్రత సాధించడం అంత సులభం కాదు. వర్షం తర్వాత పిచ్ వేగం కొద్దిగా పెరిగింది, బంతి మరింత చురుగ్గా కదిలింది. లక్ష్యం కూడా తగ్గడంతో మేం మా సాధారణ ఆట ఆడేందుకే ప్రయత్నించాం. ఆ సమయంలో విరాట్ భాయ్ ఆడిన తీరు మా పనిని చాలా సులభతరం చేసింది" అని గిల్ పేర్కొన్నాడు. తదుపరి మ్యాచ్‌కు జట్టులో చేయాల్సిన మార్పులపై అడగ్గా, "ప్రత్యేకంగా మార్పులేమీ అవసరం లేదు. మాకు స్థిరత్వమే ముఖ్యం. ఇదే ప్రదర్శనను మళ్లీ మళ్లీ పునరావృతం చేయగలిగితే, మేం చాలా మంచి స్థితిలో ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్దేశించగా, జట్టు 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.



అనంతపురం నూతన మేయర్ గా బీసీ రమేష్ గౌడ్..







-5981 ఓట్ల మెజారిటీతో బిజెపి అభ్యర్థి అజేష్ బాబుపై వైసిపి అభ్యర్థి రమేష్ గౌడ్ విజయం..

-చరిత్రాత్మక విజయం సాధించిన వెంటనే అనంత నివాసానికి రమేష్ గౌడ్...

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం నూతన మేయర్ గా బీసీ రమేష్ గౌడ్.. 5981 ఓట్ల మెజారిటీతో బిజెపి అభ్యర్థి అజేష్ బాబుపై వైసిపి అభ్యర్థి రమేష్ గౌడ్ విజయం.. చరిత్రాత్మక విజయం సాధించిన వెంటనే అనంత నివాసానికి రమేష్ గౌడ్... హారతులు పట్టి స్వాగతం పలికిన మహిళలు.. అనంత ను హత్తుకుని భావోద్వేగానికి గురైన రమేష్ గౌడ్.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తో పాటు, పార్టీ శ్రేణులకు, అనంత ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపిన రమేష్ గౌడ్.. అనంతపురం అభివృద్ధికై కృషి చేస్తానని రమేష్ గౌడ్ వెల్లడి..















అపెక్స్ డయాగ్నొస్టిక్స్ సెంటర్ సీజ్





అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, నవంబర్ 04 :

అనంతపురం నగరంలోని సాయి నగర్ మొదటి క్రాస్ లోని అపెక్స్ డయాగ్నోస్టిక్స్ కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. కాల పరిమితి దాటినా రెన్యువల్ చేసుకోకపోవడంతో గత నెల 29న అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లో రెన్యువల్ చేసుకోవాలని కోరినప్పటికీ డయోగ్నస్టిక్ కేంద్రం యాజమాన్యం స్పందించకపోవడంతో గడువు తీరడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డెమో అధికారులు, సిబ్బంది బుధవారం సాయంత్రం ఆ కేంద్రంలోని స్కానింగ్ , సిటీ, ఎమ్మారై యూనిట్లను యాజమాన్యం, రెవిన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేశారు. అనంతరం పంచనామ నిర్వహించి యాజమాన్యానికి సీజ్ చేసిన పరికరాల పత్రాన్ని అందజేశారు. పి ని పి ఎన్ డి టి, ఏపీ ఏవీఎంసీఈ చట్టాల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్కులు, డయోగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ యూనిట్లపై చర్యలు తప్పవని డిఎంహెచ్వో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు, డివ్యూటీ డెమో లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీత, లీగల్ సలహాదారు ఆషారాణి, హెడ్ కానిస్టేబుల్ రమేష్ నాయక్ బృందం, వీఆర్వో సాయి గాయత్రి, , డివ్యూటీ ఆరోగ్య విద్యాధికారి వేణుగోపాల్, విజయ్ భాస్కర్, శ్రీకాంత్, జాఫర్ వలి తదితరులు పాల్గొన్నారు.

35 ఏళ్ల కోటను బద్దలు కొట్టిన శ్యామల









-అనంతపురం అర్బన్ 12వ డివిజన్ కార్పొరేటర్ గా జనసేన పార్టీ అభ్యర్థి శ్యామల

అద్భుతమైన మెజారిటీ తో గెలుపొందారు,

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :



మా జనసేన నాయకులు సింగరాయని చైతన్య కృష్ణ మాట్లాడుతూ 12వ డివిజన్ నందు 35 ఏళ్ల కోటను బద్దలు కొట్టి అద్భుతమైన మెజారిటీతో మా అమ్మ శ్యామల గెలుపొందారన్నారు. 12వ డివిజన్ అభివృద్ధి మా లక్ష్యం, అందరినీ కలుపుకొని డివిజన్ అభివృద్ధి కొరకు ముందుకెళ్తానని తెలియజేశారు, ఈ గొప్ప విజయానికి కారణమైన 12వ డివిజన్ ప్రజలకు, మిత్ర బృందానికి, మరియు జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు



టీసీ వరుణ్ కి.అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి ఎ



పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కి



ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



అనంత నూతన మేయర్ రమేష్ గౌడ్ కు పుష్పగుచ్ఛం శాలువాతో ఘనంగా సన్మానించిన

-ఏపీ ఎమ్మార్వీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :





అనంతపురం నూతన మేయర్ గా ఎన్నికైన బీసీ రమేష్ గౌడ్ ని వారి స్వగృహం నందు ఏపీ ఎమ్మార్వీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు శుభాకాంక్షలు తెలుపుతూ దుష్యాలవాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ నగర అభివృద్ధి ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి మున్సిపాలిటీ పరిధి నందు వివిధ రకాలుగా అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో అనంతపూర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చేపల సంగీత ఘన విజయం విజయానికి సహకరించిన

-ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తనకు విజయాన్ని అందించిన 48వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు చేపల సంగీత

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 04 :



నగరంలోని 48వ డివిజన్ కార్పొరేటర్ చేపల సంగీత ఘన విజయం సాధించారు. తన విజయానికి సహకరించి, ఆదరించిన డివిజన్ ప్రజలకు, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్కు, కూటమి నాయకులకు, కార్య కర్తలకు చేపల సంగీత, చేపల హరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం టీడీపీ అర్బన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి, తమ విజయానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ శాలువా తో చేపల సంగీత ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710